RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



22 జూన్ 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:20

## ప్రజా జీవన శైలిలో యోగా అంతర్భాగంగా మారింది

### ప్రధాని మోడీ



విశాఖపట్నం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు లక్షల మంది యోగాసనాలు వేశారు. . బీచ్ పొడవునా 29 కి.మీ. మేర 326 కంపార్ట్మెంట్లలో 3.26 లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, యోగాకు వయసు, హద్దులు వంటి పరిమితులు లేవని, ఇది అందరికీ చెందిందని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల జీవనశైలిలో యోగా అంతర్భాగంగా మారిందని, ఇది ప్రపంచాన్ని ఏకం చేసే శక్తిగా నిలిచింది. 11 ఏళ్లలో యోగా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి జీవనశైలిలో భాగంగా మారింది.. జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినంగా జరపాలన్న భారతదేశ ప్రతిపాదనను తక్కువ సమయంలోనే 175 దేశాలు ఆమోదించాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "యోగాంధ్ర" కార్యక్రమాన్ని, ముఖ్యంగా నారా లోకేష్ కృషిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు.

40 నిమిషాల పాటు ఈ కార్యక్రమం సాగింది. అనంతరం అక్కడ విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రతాపరావు జాదవ్, డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, భూపతిరాజు శ్రీనివాసవర్మ తదితరులు హాజరయ్యారు.యోగాను ఒక ప్రజా ఉద్యమంగా మార్చి, ప్రపంచాన్ని శాంతి, ఆరోగ్యం, సామరస్యం వైపు నడిపించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నాయకత్వాన్ని, ప్రజలను అభినందిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యోగా అభ్యాసకులకు, యోగా ప్రేమికులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి

**భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి**

**ప్రభుత్వం, విద్యుత్ సిబ్బంది ఒక ఆదర్శ కుటుంబం**

**విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు శాతం డీఏ పెంపు**

**71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం**

**పెంచిన డిఏ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి**

**౹-డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు**



విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, ఇ%శీ%దుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు డి ఎ ప్రకటించి ప్రసంగించారు. ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి ణూ నీ పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తోపాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న %ణూ% ను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఎతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యం అయ్యింది అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చింది, గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుంది రాష్ట్రంలో 2029-30 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది, 2034-35 నాటికి 33, 773 మెగావాట్ల డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందని వివరించారు. భవిష్యత్తు డిమాండ్ కు పెట్టిపు విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటినుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025 తీసుకువచ్చి 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, 1104 యూనియన్ నేత సాయిబాబా, 327 యూనియన్ నాయకులు శ్రీధర్ , పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్,పెన్షనర్స్అసోసియేషన్నాయకుడు సత్యనారాయణ, ౹=ఎఖయూనియన్ నాయకులు కరెంటు రావుతదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

**రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు**

**మూడు విడతల్లో 10వేల రెవెన్యూ సదస్సులు, 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ**

**౹-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**



హైదరాబాద్: దశాబ్దకాలం పాటు బి.ఆర్.ఎస్ పాలనలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో మంత్రి శనివారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. పదేళ్లలో రైతులు పడ్డ కష్టాలు బాధలు వారు ఏవిధమైన సమస్యలను ఎదుర్కొన్నారో చెప్పడానికి ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. ఏప్రిల్ 14న భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగిందని ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందన్నారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకురావడం జరిగిందని మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు , తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు రాగా సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ

**లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో కేటీఆర్**

హైదరాబాద్ జూన్ 21 : స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు.

**టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో..**

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ-హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు.

**శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది..**

కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు.

**వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం..**

వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు.

## ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ ఐడీఎఫ్ దళాలు దాడులు

న్యూ ఢిల్లీ జూన్ 21: ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం తొమ్మిదో రోజుకు చేరింది. టెహ్రాన్‌లోని అణు కేంద్రాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఇరాన్‌లోని కీలక అణు కేంద్రానికి నిలయమైన ఇస్ఫహాన్ నగరంపై ఇజ్రాయెల్ దళాలు దాడులు జరిపినట్లు ఇరాన్ తాజాగా పేర్కొంది. అయితే, ఈ దాడిలో ఎలాంటి ప్రమాదకర వాయువులు లీక్ అవ్వలేదని తెలిపింది. అక్కడ అణ్వాయుధాల తయారీకి అవసరమయ్యే పరికరాలు, ప్రాజెక్టులు ఉన్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడులతో ఇస్ఫహాన్ నగరం పేలుళ్లతో దద్దరిల్లినట్లు తెలిపింది. మరోవైపు ఖొండాబ్ అణు పరిశోధనా రియాక్టర్ సమీపంలోని ప్రాంతంపై కూడా ఇజ్రాయెల్ దాడులు జరిపినట్లు పేర్కొంది.మరోవైపు టెహ్రాన్‌లోని డజనుకుపైగా సైనిక స్థావరాలపై గురువారం రాత్రి 60కి పైగా తమ ఫైటర్ జెట్లు దాడి చేశాయని, 120కిపైగా బాంబులను ప్రయోగించాయని ఇజ్రాయెలీ వైమానిక దళం శుక్రవారం వెల్లడించింది. క్షిపణి భాగాలను తయారుచేసే సైనిక పారిశ్రామిక ప్రదేశాలపైన, క్షిపణి ఇంజిన్ల కోసం ఉపయోగించే ముడి పదార్థాలను తయారు చేసే ప్రదేశాలపైన ఫైటర్ జెట్లు దాడి చేసినట్లు ఎక్స్ వేదికగా ఇజ్రాయెల్ వైమానిక దళం తెలిపింది. ఏళ్ల తరబడి వీటిని ఇరాన్ నిర్మించుకుందని, ఇరాన్ రక్షణ శాఖకు, అణు కార్యక్రమానికి ఈ పారిశ్రామిక కేంద్రం అత్యంత కీలకమని తెలిపింది.

ప్రజాబలం

22 జూన్ 2025 ఆదివారం

# ఆరోగ్యకరమైన జీవితానికి యోగా అసలైన సాధనం

## జీవన శైలిలో మార్పులతో సంతోషం రెట్టింపు
## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఆరోగ్యం కుటుంబ సంక్షేమ మరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకు నిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనించాలని, ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధన యోగా అని అన్నారు. యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆనందంగా ఉండాలని గవర్నర్ అన్నారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన బహుమతి అని, "యోగా కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మను ఏకం చేస్తుందని, ఆరోగ్య సమస్యలకు ఇది ఉత్తమ పరిష్కారం" అని అన్నారు. యోగా చేయడానికి దృఢ సంకల్పం మరియు మంచి గురువు అవసరమని, యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులలో యోగాభ్యాసం ద్వారా ఒత్తిడిని నివారిస్తుందని ఏకాగ్రతను పెంపొందిస్తుందని, ప్రతి పాఠశాలలో యోగా తరగతులు నిర్వహించాలని ఈ యోగ సాధన ద్వారా విద్యార్థులకు మానసిక స్పష్టత, శారీరక బలం మరియు ఏకాగ్రతను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు. యోగ ధ్యానం అనేది ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడు సాధనమని ప్రపంచ సమాజానికి యోగా అనే గొప్ప వరాన్ని అందించిన మహర్షి పతాంజలి చిరస్మరణీయులను అన్నారు. క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని, యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులను కాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతోపాటు చురుకుగా పని చేస్తారని, అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైన నయం చేసే సాధనమని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత అలవర్చుకోవాలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందే ఆరోగ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పాటించినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాటల మాంత్రికుడు పాత్రో

తెలుగు చిత్ర సీమ లో చెరగని సంతకం గణేష్ పాత్రో. సినిమాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భాను సారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అను గుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్నదన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువ మంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండితెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్య తరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్ట పడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు.గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్బై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్పాత్రోనే సంభాషణలు రాశారు. బాల చందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలక పాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్తో గణేష్పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్ పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్ పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతికుమార్తో కలసి పలు చిత్రాలకు పనిచేశారు.గణేష్పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించు కున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్ పాత్రో విజయ నగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీనారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభించారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. 'పావలా', 'కొడుకు పుట్టాల', 'ఆలోచించండి' వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో 'కొడుకు పుట్టాల' నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభిం చింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమ కూర్చారు.125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. "హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం"... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.

## గాజా, ఇరాన్పై ఇజ్రాయిల్ మారణహోమం పై భారత్ మౌనం వీడాలి కాంగ్రెస్ నేత సోనియా గాంధీ



న్యూఢిల్లీ జూన్ 21 : గాజా, ఇరాన్పై ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణహోమం పట్ల భారత్ మౌనంగా ఉండడాన్ని కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తప్పుపట్టారు. భారత్ తన స్వరాన్ని కోల్పోవడమే కాదు, విలువల్ని సరెండర్ చేసినట్లు అవుతుందని ఆమె పేర్కొన్నారు. ద హిందూ ఆంగ్ల దినపత్రికలో సోనియా రాసిన వ్యాసాన్ని పబ్లిష్ చేశారు. ఇండియాన తన స్వరాన్ని వినిపించేందుకు ఇంకా ఆలస్యం కాలేదన్న టైటిల్తో ఆ ఐటమ్ను రాశారు. పాలస్తీనా, ఇజ్రాయిల్ అంశంపై గతంలో కుదిరిన ఒప్పందాన్ని అమలు చేయడంలో కేంద్రంలోని మోదీ సర్కారు విఫలమైనట్లు ఆమె పేర్కొన్నారు.భారత్ తన వైఖరిని స్పష్టం చేయడంలో ఆలస్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఇప్పటికైనా ఆలస్యం కాలేదని, భారత్ తన నిర్ణయాన్ని స్పష్టంగా తెలుపాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉన్న ఉద్రిక్త పరిస్థితులను తగ్గించేందుకు దౌత్యపరమైన చర్చలు చేపట్టాలని ఆమె తన వ్యాసంలో సూచించారు. పశ్చిమాసియా అంశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న విధ్వంసకర వైఖరిని ఆమె ఖండించారు.

# గాంధేయ వాదానికి ప్రతీక..

## రాజ్యాంగ విలువలకు ప్రతిరూపం ఎన్.ఎస్ బోసు రాజు
## ఆత్మ కథ చైతన్య సాగర పుస్తక ఆవిష్కరణ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
## గాంధేయ వాదానికి ప్రతీక..

రాజ్యాంగ విలువలకు ప్రతిరూపం ఎన్.ఎస్ బోసు రాజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కర్ణాటకలోని రాయచూర్ లో శనివారం బోస్ రాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. ఆయన ఆత్మకథ చైతన్య సాగర పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భారత జాతీయ కాంగ్రెస్ సిద్ధాంతాలను, విలువలకు కట్టుబడి బోసు రాజు జీవించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో బోసు రాజు ఎప్పుడు ముందుంటారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా అధ్యక్ష స్థాయి నుంచి ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మంత్రి స్థాయికి ఎదిగిన నాయకుడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను పునికిపుచ్చుకున్న వ్యక్తి బోసు రాజు.. కాంగ్రెస్ పార్టీ విధానాలను విస్తరించేందుకు, పార్టీని బలోపేతం చేసేందుకు.. ఆయన జీవితం మొత్తం కష్టపడ్డారు. పార్టీ ఎక్కడ కష్టంలో ఉంటే అక్కడకు ఏఐసీసీ ఆదేశాలతో వెళ్లి పార్టీకోసం పనిచేసిన నిబద్ధతగల నాయకుడు అని చెప్పారు. తెలంగాణలో సైతం పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు.
ధైర్యంగా సంస్కరణల కోసం పోరాడటం, శాస్త్రీయ దృష్టికోణాన్ని ప్రోత్సహించటం, జాతీయ మరియు ప్రాథమిక విధులను పాటించటం ఇవన్నీ ఆయన వ్యక్తిత్వంలో నిత్యంగా ప్రతిఫలించాయి.తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ప్రచార కమిటీ చైర్మన్ గా, సీఎల్పీ నాయకుడిగా పనిచేసిన సమయంలో బోసురాజు ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్నారని గత అనుభవాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బోసు రాజు కృషి కీలకమైంది అన్నారు. కర్ణాటక గెలుపులోను బోసు రాజు కృషి గొప్పదని చెప్పడంలో సందేహం లేదనీ డిప్యూటీ సీఎం అన్నారు.కాంగ్రెస్ పార్టీకి వారు ఇంకా సేవ చేసేందుకు ఆయు, ఆరోగ్యాలను భవంతుడు ప్రసాదించాలని కోరుకుంటూ.. మరొక్కసారి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## విమాన ప్రమాదం భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించండి
## ఎయిర్ ఇండియాను ఆదేశించిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్

న్యూ డిల్లీ జూన్ 21:గత గురువారం గుజరాత్లో ఘోర విమాన ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. భద్రతా లోపానికి కారణమైన ముగ్గురు ఉద్యోగులను తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. ఈ విషయాన్ని సంబంధిత వర్గాలు శనివారం వెల్లడించాయి. ఆ ముగ్గురు అధికారుల్లో ఎయిర్లైన్ డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ కూడా ఉన్నట్లు తెలిసింది.అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం ఎయిర్పోర్ట్కు సమీపంలోని ఓ బిల్డింగ్పై కుప్పకూలిన విషయం తెలిసిందే. విమానం కూలిన అనంతరం 1,000 డిగ్రీల ఉష్ణోగ్రతతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటలో మొత్తం 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఇక ఈ ఘటనలో మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో డీఎన్ఏ పరీక్ష ద్వారా మృతదేహాలను అధికారులు గుర్తిస్తున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు. దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్లైనర్ విమానం అహ్మదాబాద్ ఎయిర్పోర్ట్ సమీపంలో బిల్డింగ్పై కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# ఫిజిక్స్ వాలా తో చేసుకున్న ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలి.

### - ప్రభుత్వమే నాణ్యమైన ఉచిత కోచింగ్ ఇప్పించాలి.

హైదరాబాద్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్ , కస్తూర్బా గాంధీ బాలికలు విద్యాసంస్థలలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా జెఈఈ, నీట్ , క్లాట్ కోచింగ్ ఇవ్వాలనీ నిర్ణయించటం హర్షించదగ్గ విషయం . కానీ ఈ కోచింగ్ ను కార్పోరేట్ ఎడ్యు టెక్ సంస్థ " ఫిజిక్స్ వాలా" తో తెలంగాణ అచివర్స్ 2025 కోసం చేసిన ఒప్పందాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వమే ఉచిత కోచింగ్ ను అందించే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని కోరుతుంది. వ్యాపార దృక్పథంతో పనిచేస్తున్న "ఫిజిక్స్ వాలా" వంటి సంస్థలతో కాకుండా ప్రత్వమే ఉచితంగా నాణ్యమైన కోచింగ్ ఇప్పించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతుంది.



రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్షణ్ కుమార్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్కమార్క

# విప్లవానికి నాంది పలికిన తొలి త్యాగగాధలు

1897 జూన్ 22... భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఒక ఘట్టం కాదు, గుండెకు గుబులుతో తాకే జ్ఞాపకం. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులైన డబ్ల్యూ.సి.రాండ్, ఆయెర్స్ట్ హత్యలకు గురైన ఈ రోజు, భారత యువత బ్రిటిష్ పాలనపై సాయుధ నిరసనగా తొలి మంటలను రగిలించిన రోజు. మహారాష్ట్రలోని పూణే నగరంలో బ్రిటిష్ అధికారులు డబ్ల్యూ.సి. రాండ్, ఆయెర్స్ట్ హత్యకు గురైన ఈ సంఘటన, బ్రిటిష్ పాలనపై భారతీయుల అసహనానికి, అణచివేతకు వ్యతిరేకంగా రాజుకున్న అగ్నిపర్వతానికి ప్రతీక. ఈ హత్యల వెనుక ఉన్నవారు ఛాపేకర్ సోదరులు- దామోదర్ హరి, వాసుదేవ హరి, బాలకృష్ణ హరి %-% మరియు మహాదేవ్ వినాయక్ రనడే. వీరిని భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలర్పించిన తొలి విప్లవ కారులుగా చరిత్ర గుర్తిస్తుంది. 1857 తిరుగుబాటు తర్వాత భారతదేశంలో తీవ్రవాద జాతీయవాదం యొక్క మొదటి కేసు ఇది. 19వ శతాబ్దాంతంలో మహారాష్ట్రను ప్లేగు మహమ్మారి పట్టి కుదిపేసింది. ప్రజల మధ్య అపోహలు, అవిశ్వాసం వ్యాపించిన సమయంలో, ప్రజలకు ప్రగాఢంగా తోడుగా నిలవాల్సిన బ్రిటిష్ పాలకులు, దయా ధర్మాలు మరిచి దురాశ, దురాగ్రహాలకు లోనయ్యారు. ప్లేగు నివారణ పేరుతో పూణే నగరంలో స్పెషల్ ప్లేగ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషనర్ డబ్ల్యూ.సి. రాండ్ ఆదేశాలపై బ్రిటిష్ సైనికులు స్థానికుల ఇళ్లలో బలవంతంగా చొరబడడం, మహిళల గౌరవాన్ని త్రోసిపుచ్చేలా ప్రవర్తించడం, ఆస్తులను ధ్వంసం చేయడం వంటి దుష్కృత్యాలకు పాల్పడ్డారు. ఈ పరిస్థితులు ప్రజలలో తీవ్ర అసహనాన్ని కలిగించగా, యువతలో ప్రత్యక్షంగా ప్రతీకారం తీర్చుకోవాలనే భావన చెలరేగింది.దామోదర్ హరి చాపేకర్ చిన్ననాటి నుంచే దేశభక్తితో పెరిగారు. దేశీయ సాంస్కృతిక సంస్థలైన వంగమయ సేవా సమితి వంటి ఉద్యమాల ద్వారా యువతను ఉత్తేజితం చేశారు. వాసుదేవ్, బాలకృష్ణ చాపేకర్ సోదరులు కూడా ఆయుధాల వినియోగంలో ప్రావీణ్యం సంపాదించారు. బ్రిటిష్ అధికారుల దురాచారాన్ని సహించలేని స్థితికి చేరుకున్న వీరు, రాండ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మహాదేవ్ వినాయక్ రనడే అనే యువకుడు కూడా ఈ కుట్రలో వారితో సహకరించాడు. 1897 జూన్ 22న రాణి విక్టోరియా వజ్రోత్సవాల సందర్భంగా డబ్ల్యూ.సి. రాండ్ బగ్గీపై నగరానికి బయలుదేరిన సమయంలో ఛాపేకర్ సోదరులు ఆయన్ను వెంబడించి కాల్పులు జరిపారు. రాండ్ అక్కడికక్కడే మరణించగా, ఆయెర్స్ట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇది భారత స్వాతంత్ర్య పోరాటంలో 'పథకబద్ధమైన తొలిసారిగా జరిపిన హత్య'గా చరిత్రలో నిలిచింది. ఈ సంఘటన తర్వాత పూణేలో కలకలం రేగింది. బ్రిటిష్ ప్రభుత్వం విచారణ చేపట్టి దామోదర్ హరిని అరెస్టు చేసింది. అతి కొద్ది కాలంలోనే వాసుదేవ్, బాలకృష్ణ, రనడే కూడా పట్టుబడ్డారు. చాపేకర్ సోదరుల విచారణ రహస్యంగా కాకుండా బహిరంగంగా జరిగింది. వారు తమ నేరాన్ని దాగకుండా ధైర్యంగా అంగీకరించి, దేశ సేవే తమ ధ్యేయమని?గా ప్రకటించారు. వారి తీర్పు ప్రకారం దామోదర్ హరిని 1898 ఏప్రిల్ 18న, వాసుదేవ్ హరిని 1899 మే 8న, బాలకృష్ణ హరిని 1899 మే 12న ఉరితీశారు. మహాదేవ్ రనడేను కూడా అదే విధంగా ఉరితీశారు. ఈ కుట్రకు సహకరించినట్లు ఆరోపణలపై ఖండో విష్ణు సాథే అనే విద్యార్థికి పదేళ్ల కఠిన శిక్ష విధించారు. చాపేకర్ సోదరులు చేపట్టిన చర్యను హింసాత్మకంగా పేర్కొనటం సామాన్యంగా జరిగే ముద్రవేయడమే కాని, అది బ్రిటిష్ అధికారుల దుర్మార్గ పాలనకు ఎదురుదెబ్బగా, తలెత్తిన సమర శంఖారావంగా భావించాలి. వీరి త్యాగం తదుపరి తరం యువతలో దేశభక్తిని, తిరుగుబాటును రగిలించింది. వీరి ప్రేరణతోనే సావర్కర్, భగత్ సింగ్, నేతాజీ , రాజగురు వంటి అనేక మంది స్వాతంత్ర్య యోధులు తమ తమ మార్గాల్లో పోరాటం చేపట్టారు. చాపేకర్ సోదరుల సంఘటన ఆధారంగా 1979లో రూపొందిన 'జూన' అనే మరాఠీ చిత్రం వారి త్యాగగాధను ప్రజల ముందుకు తీసుకొచ్చింది. ఈ చిత్రంలో చారిత్రక ప్రామాణికతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి దేశభక్తిని నేటి తరానికి తెలియజేసే ప్రయత్నం జరిగింది. అలాగే 2017లో అదే పేరుతో మరో సినిమా రూపొందినది.చాపేకర్ సోదరుల విప్లవ చర్యలు దేశ స్వాతంత్ర్య చరిత్రకు తొలి సాయుధ పోరాటానికి నాంది పలికాయి. వారి ఆత్మత్యాగం భారతీయుల మది లోకి స్వేచ్ఛ పట్ల ఆకాంక్షను నాటింది. బ్రిటిష్ పాలనను ప్రతిపక్షించేందుకు జనహృదయాన్ని సిద్ధం చేసింది. మితిమీరిన రాజపాలనపై ప్రజాస్వామ్యాత్మక గళాన్ని కాదు, అవసరమైతే ఆయుధాన్ని కూడా ఎత్తాల్సిన పరిస్థితి అప్పటికి స్పష్టమైంది. వీరి త్యాగం చరిత్ర పుస్తకాల్లో చిన్న పేరుగా కనిపించవచ్చేమో గాని... భారతదేశ భవిష్యత్తును మలచిన తొలి ధైర్యవంతుల చారిత్రక చిరునామాగా శాశ్వతంగా నిలిచిపోతుంది. వారి అమరత తరం తరాలకు దేశభక్తికి మార్గసూచిగా నిలుస్తూనే ఉంటుంది.

# ఆరుద్రపురుగు- ఎరువుల వాడకంతో కనుమరుగు

దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా, తమకు శుభ సూచకంగా రైతులు భావించే, ఆరుద్ర పురుగులు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి.. ఆరుద్ర నక్షత్రములలో ఆరవది. రాశి చక్రములలో, "ఆరుద్ర" నక్షత్రం యొక్క నాలుగు పాదములు, "మిధున (జెమిని) రాశికి చెందుతాయి. వ్యవసాయ పనులు ప్రారంభించ దానికి, "ఆరుద్ర కార్తె" అనుకూలమైనది. ఈ కార్తెలో మాత్రమే కనబడేది ఆరుద్ర పురుగు. ఇది మొఖమల్ బట్టను చుట్టుకున్నట్లుగా ఉండి, ఎర్రగా బుర్రగా, బొద్దుగా ఉంటుంది. అందంగా ఉండే ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఏడాదికి ఒకసారి మాత్రమే ప్రత్యక్షమౌతుంది. "ఇట్టే వచ్చి, అట్టే మాయమౌతావు, ఆరుద్ర పురుగుకు మల్లే." అని తెలుగు నాట, ఒక జాతీయము మిగుల ప్రాచుర్యములో ఉంది. ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల "పట్టు పురుగు" అనీ, "చందమామ పురుగు " అనీ, "లేడీ బర్డ్" అనీ, "ఇంద్రగోప పురుగు" అని కూడా అంటారు. ఇలా చాలా పేర్లను కలిగి ఉన్న ఈ పురుగు చూడటానికి అరంగుళం సైజులో ఉండి, ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే – అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద, కొన్నిచోట్ల ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో, విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపిస్తాయి. బీడువారిన నేలపై తొలకరి జల్లులు పడగానే, బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వస్తాయి. అలా ఆరుద్ర పురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ, రైతన్నలు వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. ఆరుద్ర పురుగులకు రైతులకు అవినాభావ సంబంధం ఉంది. వీటిని ఏ రైతు చంపడు, ఎవ్వరినీ చంపనీయడు... వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని "ఆరుద్ర పురుగు " అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు "శుభసూచకం"గా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదటు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు. గ్రామాల్లో ఈ పురుగులు కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఆరుద్ర పురుగుల దర్శనంతో, ఆ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడుతాయని సంకేతం. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది. ఇసుక నేలల్లో, బొరియలు చేసుకుంటూ, అందులోనే జీవిస్తూ, తొలకరి వర్షాలకి బయటకి వస్తాయి. ఇవి నేలలోని సూక్ష్మ క్రిముల్ని పట్టి తింటూ, రైతులకి మేలు చేస్తాయి. ఇవి అలా బయటకి వచ్చినప్పుడు వర్షానికి. తడిసిన నల్లని భూమి మీద, ఆకుపచ్చని గీతల్లాంటి గడ్డి మీద ఎర్రని చుక్కలు అద్దినట్లుగా కనిపిస్తాయి. ఆ దృశ్యం ఎంతో హృద్యముగా ఉంటుంది. ఇవి మృదువుగా వుండి ముట్టుకుంటే వెల్వెట్ వస్త్రంలా మెత్తగా అనిపిస్తాయి. చూడగానే పట్టుకోవాలని అనిపించెంతగా, ముద్దుగా అందంగా కదిలే బొమ్మల్లా ఉంటాయి. పురుగులంటే భయపడే చిన్న పిల్లలు సైతం ఈ ఆరుద్ర పురుగుల్ని పట్టుకుంటారు. ముట్టుకుంటే చాలు అవి ముడుచు కుంటాయి. కొంత సేపటికి, ఏ కదలికా లేకుండా ఉంటే మెల్లగా నడవడం మొదలు పెడతాయి. అయితే ఆరుద్ర పురుగులు నెమ్మదిగా అంతరించే దశకు చేరుకుంటున్నాయి. పొలాల్లో మితిమీరిన క్రిమిసంహారక మందులు వాడకం దీనికి ముఖ్య కారణం. ఈమధ్య కాలంలో మరో ప్రమాదకరమైన ధోరణి ఛత్తీస్ గడ్ మరియు తెలుగు రాష్ట్రాల్లో చోటు చేసుకుంటున్నది. ఈ పురుగుల్ని కిలోల లెక్కన కొనే ఏజెంట్లు బయలు దేరారు. వీటి నుంచి సేకరించే నూనెను పక్షవాతం రోగులకు వాడే తైలం లోనూ, లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఆయుర్వేద మందుల తయారీలోనూ వాడుతున్నారని చెపుతారు. అరబ్ దేశాలలో కూడా ఈ పురుగుల్ని వాడుతారు. మనిషి వెదజల్లుతున్న కాలుష్యం, పురుగుల మందుల వల్ల – ఊరపిచ్చుకల, మరికొన్ని జీవాల వలే, ఇవి కూడా కనిపించకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి.

# జీవవైవిధ్య నెలవులు వర్షారణ్యాలు

హరిత వృక్షాలకు నెలవులు, జీవకోటి తావులు, పర్యావరణహిత సేవలు చేస్తున్న వర్షారణ్యాలు లేదా రెయిన్ ఫారెస్టులు ప్రపంచ మానవాళి మనుగడకు అమూల్య సేవలు అందిస్తున్నాయి. నేలలో తేమ పునాదులుగా నిత్యం పచ్చని పందిరిలను పరుస్తున్న వర్షారణ్యాలు వివిధ వృక్ష జంతు చిరునామాలుగా నిలుస్తున్నాయి. కార్చిచ్చులకు తావులేని వర్షారణ్యాలు తరతరాలుగా మానవ జీవితాలకు నీడగా నిలుస్తూ, భూమాతను కాలుష్యం నుంచి కాపాడుతూ ఎనలేని సేవలను చేస్తున్నాయి. వర్షారణ్యాల ప్రాధాన్యాన్ని గుర్తించిన అంచర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 22 జూన్ రోజున "ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం (వరల్డ్ రెయిన్‌ఫారెస్ట్ డే)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. వర్షారణ్యాలను కాపాడుకోవడం, రక్షణ గొడుగులు పట్టడం మన కనీస కర్తవ్యం కావాలి. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర వాతావరణం, జీవ వైవిధ్యం అందించడానికి నేడే కార్యాచరణకు పూనుకోవాలి. అడవుల నరికివేతను నిషేధించడం, అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడం, సుస్థిర ప్రణాళికలు అమలు చేయడం విధిగా జరగాలి. వర్షారణ్యాల్లో అపార పక్షులజాతులు, వైవిధ్య జంతు జాతులు, విలువైన వృక్ష సంపద దాగి ఉంటాయి. మానవాళికి సురక్షిత తాగునీరు అందించే నెలవులుగా వర్షారణ్యాలు పని చేస్తున్నాయి. గాలిలో కార్బన్ డై ఆక్సైడ్‌ను తగ్గించడం, భూమాత రక్షణకు చేయూతనివ్వడం, ప్రతికూల వాతావరణ మార్పులను కట్టడి చేయడం, విలువైన ఔషధాలను అందించడం, కలపను అందించడం, మాంసానికి తావులు, పర్యాటకానికి ఊతమివ్వడం, పోషకాహారాన్ని అందించడం, నేల సారాన్ని పెంచడం, సాంస్కృతిక ప్రదేశాలుగా నిలవడం, ఆహార భద్రతకు చేయూతనివ్వడం, జీవ వైవిధ్య పరిరక్షణ, కార్గన్ ఉద్గారాలను తగ్గించడం, మిలియన్ల కుటుంబాలకు జీవనోపాధులను కల్పించడం లాంటి పలు ప్రయోజనాలను వర్షారణ్యాలు కల్పిస్తున్నాయి. 2017లో ప్రారంభమైన ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం వేదికగా మానవాళి ఆరోగ్యానికి ఉపకరిస్తున్న వర్షారణ్యాలను కాపాడుకుంటూనే, జీవకోటి మనుగడకు ఊపిరులూదుతూ పటిష్ట అడుగులు పడాలి. 2025 ప్రపంచ వర్షారణ్యాల దినం ఇతివృత్తంగా "అడవులు – ఆహారం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. మన చుట్టుపక్కల ఉన్న వర్షారణ్యాలను కాపాడుకుంటూ, వాటితో కలిసి సహజీవనం చేయడం మన జీవనశైలిలా భాగం కావాలి. వర్షారణ్యాలకు వనభోజనాలా లేదా పర్యాటకాలకు ప్రణాళికలు వేద్దాం.

# ఐదు ఆలయాలకు కల్తీ నెయ్యి...

తిరుమల, జూన్ 21, తిరుమలలోలడ్డు వివాదం ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. తిరుమల లడ్డూ తయారీలో వినియోగించే నెయ్యి కల్తీ జరిగిందన్న అనుమానాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో నెయ్యిలో జంతు కొవ్వు కలిపారు అన్న ఆరోపణలు వచ్చాయి... దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతోంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సంయుక్తంగా ఏర్పాటైన ఈ బృందం విచారణను ప్రారంభించింది. అయితే ఈ దర్యాప్తులో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాఖండ్ కు చెందిన బోలె బాబా డెయిరీ అక్రమాలు బయటపడ్డాయి. తిరుపతిలోని ఓ చిన్న డెయిరీ ద్వారా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఒక్క తిరుమలకే కాదు శ్రీకాళహస్తి, కాణిపాకం, విజయవాడ దుర్గమ్మ, శ్రీశైలం, ద్వారకా తిరుమల వంటి దేవాలయాలకు కూడా ఈ కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తాజాగా తేలింది. తిరుపతిలోని డైరీకి కమిషన్లు చెల్లించి.. ఆ కంపెనీ పేరుతో కల్తీ నెయ్యిని దేవాలయాలకు పంపినట్లు తేలిందని సమాచారం.కేవలం టీటీడీకి మాత్రమే కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు అంతా భావించారు. కానీ ఇప్పుడు ఇతర దేవాలయాలకు సైతం సరఫరా జరిగినట్లు గుర్తించడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నెల్లూరు ఏసీబీ కోర్టులో భోలే బాబా డైరీ జనరల్ మేనేజర్ హరి మోహన్ రానా మూడోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు విచారణ చేపట్టగా ఏపీపీ వాదనలు వినిపించారు. హరి మోహన్ ఈ ఎపిసోడ్ లో సూత్రధారి అని.. బయటకు వస్తే సాక్ష్యాధారాలు మాయం చేస్తారని.. సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఏపీపీ వాదించారు. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి బెయిల్ పిటిషన్ తిరస్కరించారు. ఈ సందర్భంగా నే కేవలం తిరుమల కే కాదు.. అన్ని దేవాలయాలకు సరఫరా చేసిన నెయ్యి కల్తీ జరిగిందని తెలుస్తుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.తిరుమలలో వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు బయటపెట్టారు. అటు తరువాత ఈ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ ఇరుకున పడింది. దీంతో ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం పై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో అత్యున్నత న్యాయస్థానం సిబిఐ అధికారి నేతృత్వంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.

గత కొద్ది రోజులుగా ఈ బృందం తిరుమలను వేదికగా చేసుకుని దర్యాప్తు చేస్తూ వస్తోంది. ఈ దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు నివేదించే అవకాశం ఉంది.

అయితే కచ్చితంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

## కేబీఆర్ పార్క్ లో యోగా డే కార్యక్రమాలు

## పాల్గొన్న మంత్రి పొన్నం



హైదరాబాద్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ కేబీఆర్ పార్క్ లో యోగా డే కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ యోగాసనాలు వేసారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన ,ఇతర అధికారులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# యుద్ధం.. దేశాధినేతల వైఫల్యాలకు అద్దం

యుద్ధాలు ఆగాలి, మనుషులు గెలవాలి, ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం ఉంటుందన్న జ్ఞానం మన నేతలకు తెలియదా? యుద్ధోన్మాదం ఎన్నో ఆశలను ఆశయాలను చిదిమేస్తున్నా, యుద్ధం పరిష్కరించిన సమస్య లేదని తెలిసినా నిత్యం రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు దేశాధినేతలు. యుద్ధం ప్రభావాలు విస్తృతంగా వ్యాపించి ఉంటాయి, దీర్ఘకాలికంగా లేదా స్వల్పకాలికంగా ఉండవచ్చు. సైనికులు యుద్ధాన్ని పౌరుల కంటే భిన్నంగా అనుభవిస్తారు. యుద్ధ సమయాల్లో ఇద్దరూ బాధపడుతున్నప్పటికీ, ముఖ్యంగా మహిళలు, పిల్లలు దారుణాలకు గురవుతున్నారు.గత దశాబ్దంలో సాయుధ పోరాటాలలో మరణించిన వారిలో రెండు మిలియన్ల మంది వరకు పిల్లలే. యుద్ధాలు విస్తృతమైన భావోద్వేగ మానసిక ఒత్తిడిని సృష్టిస్తాయి. ప్రతి ప్రాణం వెనుక ఒక తల్లి ప్రసవ వేదన ఉంది. జూన్ 2025లో ఇరానియన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార క్షిపణి దాడులతో తీవ్రతరం అయిన ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం వినాశనానికి దారితీసింది. ఇరాన్‌లో 263 మంది పౌరులు, ఇజ్రాయెల్‌లో 24 మందితోసహా 657 మందికిపైగా మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు, స్థానభ్రంశం చెందారు. జి7 శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా శాంతి కోసం ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చినప్పటికీ సంఘర్షణ కొనసాగుతోంది. ఇరాన్- ఇజ్రాయెల్ వివాదం స్పష్టమైన కేస్ స్టడీగా ఉండటంతో, లోతైన అపనమ్మకం, సంకుచిత ప్రయోజనాలు, దేశీయ రాజకీయాలు, వ్యవస్థాగత వైఫల్యాలలో సమాధానం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ అణు ఆశయాలను అస్తిత్వముప్పుగా భావిస్తోంది, నటాంజ్, ఫోర్డోలను లక్ష్యంగా చేసుకున్న 'ఆపరేషన్ రైజింగ్ లయన్' వంటి ముందస్తు దాడులను సమర్థిస్తోంది. ప్రతిగా ఇరాన్ ఈ దాడులను సార్వభౌమాధికార ఉల్లంఘనలుగా భావిస్తోంది.

టెల్ అవీవ్, హైఫా వంటి ఇజ్రాయెల్ నగరాలపై క్షిపణి దాడులను ప్రేరేపించింది. ఇరాన్ అణుబాంబును నిర్మిస్తున్నట్లు యుఎస్ నిఘా వర్గాలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ హిజ్బుల్లా వంటి ప్రాక్సీలకు ఇరాన్ మద్దతు ఇవ్వడం ద్వారా ఇజ్రాయెల్ భయాలు తీవ్రతను పెంచాయి. దశాబ్దాల శత్రుత్వంలో పాతుకుపోయిన ఈ పరస్పర చర్య రెండు వైపులా దౌత్యంపై సందేహాస్పదంగా ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ రాయితీలను బలహీనతగా భావిస్తారు. కఠినమైన దేశీయవర్గాలు తరచుగా రాజకీయ లాభం కోసం యుద్ధాన్ని కొనసాగిస్తాయి. ఇజ్రాయెల్‌లో అవినీతి ఆరోపణలు, గాజాపై విమర్శలను ఎదుర్కొంటున్న ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంకీర్ణం, యుద్ధం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టింది, దేశాన్ని ఏకంచేసింది. ఇరాన్‌లో కమాండర్ హొస్సేన్ సలామి వంటి నాయకుల హత్య జాతీయవాదులను, పాలన విమర్శకులను కూడా సార్వభౌమాధికారం చుట్టూ తిప్పింది. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఇవ్వడం, శిఖరాగ్ర సమావేశం నుంచి ముందస్తుగా నిష్క్రమించడంతోపాటు, సమష్టి దౌత్యానికి పరిమిత నిబద్ధతను సూచించింది. యూరోపియన్ నాయకులు గల్ఫ్ మధ్యవర్తుల ద్వారా అణు చర్చలకోసం ఒత్తిడి చేశారు. కానీ అమెరికా పరపతి లేకుండా, వారి ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇరాన్‌తో జతకట్టిన రష్యా, చైనా బలమైన జోక్యం కంటే తమ సొంత ప్రయోజనాలకు రష్యాకు ఉక్రెయిన్, చైనాకు చమురు ప్రాధాన్యత ఇస్తారు. ప్రధాన శక్తులు పొత్తులు వ్యూహాత్మక లక్ష్యాలను సమతుల్యం చేస్తున్నందున ఈ విచ్ఛిన్నం ఏకీకృత చర్యను బలహీనపరుస్తుంది.శాంతి ప్రోత్సాహకాల కంటే ఆర్థిక వ్యూహాత్మక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నప్పుడు యుద్ధాలు కొనసాగుతాయి. హార్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ, దాని ఇంధన మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చమురు ధరలను పెంచాయి. ప్రపంచ మార్కెట్లను బెదిరించాయి.

ఇజ్రాయెల్‌తో ఇరాన్ వ్యతిరేక అక్షంలో భాగమైన సౌదీ అరేబియా వంటి గల్ఫ్ దేశాలు వివాదం విస్తృతమైతే ప్రతీకార చర్యలను ఎదుర్కొంటాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని భారతదేశం ఈ సమతుల్య చర్యకు ఉదాహరణగా నిలుస్తుంది. చాబహార్ నౌకాశ్రయం ద్వారా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలను కాపాడుకుంటుంది. మోడీ తటస్థ వైఖరి –యుఎన్ / ఎస్‌సిఓ అమరికలను తప్పించుకుంటూ సంభాషణను కోరడం భారతదేశ ప్రయోజనాలను కాపాడటానికి లెక్కించిన ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ అది ధైర్యమైన మధ్యవర్తిత్వాన్ని పరిమితం చేస్తుంది. దేశాలు స్వార్థానికి ప్రాధాన్యత ఇస్తాయి, యుద్ధాన్ని ఆపడానికి సమష్టి సంకల్పాన్ని తగ్గిస్తాయి. అంతర్జాతీయ సంస్థల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ యంత్రాంగాలు తరచుగా శాంతిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయి. వీటోల ద్వారా అడ్డుకోబడిన ఐక్యరాజ్య భద్రతా మండలి, బైండింగ్ తీర్మానాలను ఆమోదించడానికి కష్టపడుతుండగా, అణుప్రదేశాలపై దాడులను ఐఎఇఎ ఖండించడం అమలులో లేదు. ఇరాన్‌ను ఖండిస్తూనే ఇజ్రాయెల్ ఆత్మరక్షణకు మద్దతు ఇవ్వడం – జి7 ప్రతిస్పందన దాని తటస్థత, క్షీణింపజేసే పక్షపాతాన్ని వెల్లడిస్తుంది. ఇరాన్‌లోని ఫరాబి హాస్పిటల్ ఇజ్రాయెల్‌లోని సోరోకా మెడికల్ సెంటర్‌పై దాడులు వంటి అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలు అదుపు లేకుండా పోతాయి. నిబంధనలు దెబ్బతీస్తాయి. పౌర రక్షణ పట్ల రెండు వైపులా నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. మానవ స్వభావం సైద్ధాంతిక విభజనలో భాగంలో, యుద్ధం మానవ ధోరణి కారణంగా కొనసాగుతుంది. దేశాధినేతలు సోషల్ మీడియా ధ్రువీకరించబడిన అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది. కొందరు ఇజ్రాయెల్ దాడులు వీరోచితంగా ప్రశంసించారు, మరికొందరు వాటిని ఖండించారు. ప్రచారం ద్వారా విస్తరించబడిన ఈ సరిదిద్దలేని భావజాలాలు రాజీని దూరం చేస్తాయి. ఇరానియన్లు, ఇజ్రాయెలీయుల కోసం ప్రతిపాదించబడిన సాంస్కృతిక మార్పిడులు, ప్రత్యర్థులను మానవీకరించగలవు. కానీ పాతుకుపోయిన ద్వేషాలు అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటాయి. యుద్ధాన్ని ఆపడానికి ఈ అడ్డంకులను అత్యవసర, బహుముఖ చర్యల ద్వారా అధిగమించాలి. నిజమైన నిబద్ధతతో కూడిన శిఖరాగ్ర సమావేశాలు ఫలవంతమైన పరిష్కారం చూపగలవు. చర్చలు విశ్వాసాన్ని పెంచుతాయి. ఐక్యరాజ్యసమితి లేదా ఖతార్ నేతృత్వంలోని శిఖరాగ్ర సమావేశం పునరుద్ధరించగలదు. తక్షణమే మానవాళికోసం రెండు దేశాలు యుద్ధాన్ని ఆపాలి.

## తిరుపతి తారకరామా స్టేడియంలో యోగా డే

తిరుపతి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం తిరుపతి తారకరామా స్టేడియంలో జరిగింది. యోగ దినోత్సవ సందర్భంగా తిరుపతి జిల్లా పరిపాలన అధికారి వెంకటేశ్వర్ మరియు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు , తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య పాల్గొని విద్యార్థులతో కలసి యోగాసనాలు చేశారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంలు యోగా దేను కచ్చితంగా నిర్వహించాలని తెలిపిన కారణంగా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేస్తూ ఆరోగ్యకరంగా ఉండాలంటూ సూచించారు.ఈ కార్యక్రమంలో ఓ చిన్నారి అందరి చూపులను ఆకట్టుకుంటూ యోగాలోని విన్యాసాలను చేసింది.

# పాపం కన్నా...

గుంటూరు, జూన్ 21, సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణకు వచ్చే ఎన్నికలలో సత్తెనపల్లి నియోజకవర్గం సీటు దక్కుతుందా? లేదా? అన్న చర్చ జరుగుతుంది. ఇప్పటికే టీడీపీ నాయకత్వం ఆయనను దూరం పెట్టి మరీ వచ్చే ఎన్నికలకు ఆయనకు సత్తెనపల్లి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చేందుకు కూడా సిద్ధపడకపోవచ్చంటున్నారు. అందుకు అనేక కారణాలున్నాయని చెబుతున్నారు. కన్నా లక్ష్మీనారాయణ వయసు రీత్యానే కాకుండా ఇక జనంలో పెద్దగా తిరగలేని పరిస్థితి ఉంది. ప్రస్తుతం టీడీపీలో అంతా యువత మంత్రమే ప్రధానంగా వినిపిస్తుంది. ముఖ్యంగా టీడీపీకి పట్టున్న గుంటూరు జిల్లాలో టీడీపీ హైకమాండ్ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా అది నిజంగా వారికి వరంగానే చెప్పాలి. సీనియర్ నేతగా, కాపు సామాజికవర్గంగా కన్నా లక్ష్మీనారాయణకు తిరుగులేదు. ఎందుకంటే ఒకప్పుడు కాపు సామాజికవర్గానికి కన్నాయే బ్రాండ్ అంబాసిడర్. అయితే జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత అదికూడా పోయింది. కాపు నేత అంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ మాత్రమే ఆ సామాజికవర్గానికి కనపడుతున్నారు. ఇక జిల్లా కూడా కన్నా లక్ష్మీనారాయణకు ఇబ్బంది కరంగా మారింది. కమ్మ సామాజికవర్గం నేతలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రధానంగా టీడీపీలో ఉంటే జిల్లా పార్టీపై కూడా పట్టు చిక్కే అవకాశం లేదు. ఎందుకంటే సీనియర్ నేతలు ఎందరో ఈ జిల్లాల్లో పసుపు పార్టీలో ఉండటంతో పాటు వారి మాట చెల్లుబాటు అవుతుంది తప్పకన్నామాటను ఎవరూ ఖాతరు చేయరు. రాయపాటి సాంబశివరావు వంటి బలమైన నేతలనే వయసు ప్రభావంతో ఆయనను పార్టీ పక్కన పెట్టేసిన విషయాన్ని కొందరు గుర్తుచేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన కన్నా లక్ష్మీనారాయణ తర్వాత ఆ పదవీకాలం పూర్తికావడంతో పాటు తనకు రాజకీయ పదవులు ఏవీ దక్కవన్న నిర్ణయానికి వచ్చిన కన్నా 2024 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పటి క్యాలిక్యులేషన్స్ ప్రకారం కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి నియోజకవర్గం టిక్కెట్ ను పార్టీ ఇచ్చింది. గెలిచిన తర్వాత మంత్రి పదవి ఆశించినా, ఆయనకు దక్కకపోవడానికి అనేక కారణాలున్నాయి. సామాజికవర్గంతో పాటు జిల్లాలో అప్పటికే కీలక నేతలకు మంత్రి పదవులు దక్కడంతో కన్నా ఆశలు గల్లంతయ్యారు.... ఇకవచ్చే ఎన్నికల నాటికి కన్నా స్థానంలో కోడెల శివరాం పేరును ఖరారు చేసే అవకాశాలున్నాయని పార్టీ లో పెద్ద టాక్ నడుస్తుంది. ఎందుకంటే గుంటూరుజిల్లాలోకమ్మ సామాజికవర్గంలో కోడెల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కేసిందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తుంది. కోడెల శివప్రసాద్ కు పల్నాడుజిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆయన చనిపోయిన తర్వాత కుటుంబాన్ని చేరదీయకపోవడంపై కమ్మ సామాజికవర్గంలో అగ్రస్థానం లో ఉన్న వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంతో వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి టిక్కెట్ ను కోడెల శివరాంకు టిక్కెట్ ఇచ్చే అవకాశముందని చెబుతున్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగి సంఖ్య పెరిగినా కూడా టీడీపీ వచ్చే ఎన్నికల్లో యువతకే ప్రాధాన్యత ఇవ్వాలన్న లక్ష్యంతో ఉందని,అందువల్ల కన్నా లక్ష్మీనారాయణకు సత్తెనపల్లి కూడా దూరం అవుతుందన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. మరి కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ భవిష్యత్ ఎలా ఉంటుందన్నది చూడాలి

# ఏపీలో రఫ్ఫా..రఫ్ఫా రాజకీయాలు

విజయవాడ, జూన్ 21, ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కుతున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది. మానవతను పెంపొందించే సామూహిక ప్రక్రియ అధికారంలో ఎవరున్నా... నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.నేడు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా అదేరకమైన ఆంక్షలు విధిస్తుండటంతో ఏపీ పాలిటిక్స్ నిజంగానే రప్పా రప్పాగానే నడుస్తున్నాయంటున్నారు. ఇద్దరిలో ఎవరూ సుద్ధపూసలు కాదు. పుణ్యాత్ములు కాదన్నది సామాన్యుల మాటగా వినిపిస్తుంది. ఇక వైసీపీ అధికారంలోకి రాగానే జాతరలో పొట్టేళ్లను నరికినట్లు రప్పారప్పా నరికేస్తామంటూ జగన్ పల్నాడు పర్యటనలో ఫ్లెక్సీలు వెలిశాయి.అయితే ఆ ఫ్లెక్సీపట్టుకుంది గతంలో టీడీపీ కార్యకర్త అని వైసీపీనేతలు చెబుతున్నారు. అసలు రప్పా రప్పా అంటూ పుష్పసినిమాడైలాగు చెబితే తప్పేంటి.. అడ్డంగా తల అటు ఇటూ ఊపినా కేసులు పెట్టడం కామన్ అయిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. ఇదేమి రాజకీయం అంటూ ప్రశ్నించారు.

దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌంటర్ ఇస్తూ నాయకులకు హుందాతనం ఉండాలని, ఒకవైపు యోగా డే వేడుకలు జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారన్నానిఎద్దేవా చేశారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని, ఇష్టానుసారంగా టెర్రరిజం క్రియేట్ చేస్తే ఊరుకోబోమని చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో మొత్తం మీద ఏపీలో రప్పా రప్పారాజకీయం ఎటువైపు దారి తీస్తుందోచూడాలి.

# పేరంట్స్ ను వదిలేసిన వారికి బుద్ధిచెప్పిన ఆర్డీఓ

కడప, జూన్ 21, ఆస్తులు చేతికి వచ్చే వరకు అమ్మానాన్న ఆస్తులు చేతికి వచ్చిన తర్వాత మూసలోళ్లు చేతకాని వాళ్లు అయిపోతున్నారు. వృద్ధాప్యంలో వారిని సరిగా చూసుకోవాల్సిన బిడ్డలు పట్టించుకోని ఘటనలు చాలా చూశాం. అలాంటి బిడ్డలకు గట్టిగా బుద్ధి చెప్పారు జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ. ఆస్తులు ఉన్నా లేకపోయినా కన్నవాళ్లను చూసుకోవడం పిల్లల బాధ్యత అని చెప్పుకొచ్చారామె. ప్రొద్దుటూరురుకు చెందిన మాలేపాటి మోహునురావు, గౌరమ్మ దంపతులు ఏదో చిన్న వ్యాపారం చేసి డబ్బులు కూడబెట్టారు. ఐదుగురు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారు. వయోభారంతో వ్యాపారం సాగడం లేదు. దీంతో దాన్ని ఆపేశారు. తమను సాకుతారన్న ఆశతో రంగయ్యగారి సత్రంవీధిలో ఉన్న ఇంటిని ఏడాది క్రితం పిల్లలకు రాసి ఇచ్చేశారు. ఈ మేరకు గిఫ్ట్ డీడ్ రాసి ఉంచారు. ఆస్తి తమ చేతికి రావడంతో కుమార్తెలు తమ నిజస్వరూపం చూపించారు. తమ పేరు మీద ఆస్తి వచ్చేసరికి తల్లిదండ్రులను పట్టించుకోవడం మానేశారు. తిండి కూడా పెట్టడం లేదు. వాళ్ల అనారోగ్య సమస్యలకు మందులు కూడా ఇవ్వకుండా హింసించారు. వేరే గత్యంతరం లేకపోవడంతో ఆ ముసలిదంపతులు స్వచ్ఛంద సంస్థలు, ఇరుగుపొరుగువారి సహాయంపై ఆధారపడ్డారు. వాళ్లు వేస్తే తినడం లేదంటే పస్తులు ఉంటున్నారు. ఇలా ఎన్నిరోజులు ఇబ్బంది పడటమో అర్థం కాకపోవడంతో ఆ దంపతులు ఇద్దరూ కొన్ని రోజుల క్రితం వృద్ధాశ్రమంలో చేరారు. అక్కడ చేరిన తర్వాత పిల్లలు పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. కనీసం ఎలా ఉన్నారనే ధ్యాస కూడ లేకుండాపోయింది. ఎన్ని రకాలుగా విషయానని చేరవేసినా బిడ్డల ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో కొందరి సలహా మేరకు ఉన్నతాధికారులను ఆశ్రయించారు మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు. స్థానికంగా ఉన్న అధికారులతో మాట్లాడి విషయాన్ని ఆర్డీవోకు చేరవేశారు. మోహన్‌రావు, గౌరమ్మ దంపతులు విషాద గాథను విన్న ఆర్డీవో సాయిశ్రీ వెంటనే స్పందించారు. ఈ దంపతులతోపాటు వారి కుమార్తెలకు నోటీసులు జారీ చేశారు. అయినా వాళ్లు రాలేదు. ఫిబ్రవరి 22,మార్చి 12, 29, ఏప్రిల్ 19వ తేదీల్లో విచారణ జరిపారు. ఏ విచారణకి కూడా ఐదుగురు కుమార్తెల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా రాలేదు. మోహన్‌రావు, గౌరమ్మ దంపతులపై తమ బిడ్డలకు ఏ మాత్రం ప్రేమ ఉందో తెలుసుకున్నారు అర్డీవో. వాళ్లను సరిగా చూసుకున్న ఆధారాలు కూడా లేకపోవడంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. కుమార్తెలకు ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేస్తున్నట్టు తెలిపారు. తిరిగి ఆ ఇల్లు మోహన్‌రావు, గౌరమ్మ దంపతులకు దక్కేలా ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఆ పత్రాలను ఆ వృద్ధ దంపతులకు ఇచ్చారు.

# కంట్రోల్ చేస్తున్నారా... రెచ్చగొడుతున్నారా...

గుంటూరు, జూన్ 21,గంగమ్మ జాతరలో వేటలను నరికినట్లు రప్ప రప్ప నరుకుతాం.. ఆ మధ్యెప్పుడో అల్లు అర్జున్ చెప్పిన డైలాగ్.. నిన్న జగన్ మోహనరెడ్డి పర్యటనలో ఫ్లెక్సీల్లో చూశాం.. మళ్లీ ఇవాళ అదే జగన్ మోహనరెడ్డి చెబితే కూడా విన్నాం. ఆయన చెప్పిన డైలాగులు.. తమ కార్యకర్తలకు, హార్డ్‌కోర్ అభిమానలకు ఊపునిస్తుందేమో కానీ.. మామూలు జనానికి మాత్రం ఆయన స్థాయికి తగనిది అనిపించింది. వైసీపీలో కూడా కొంతమంది ఇక మీరు మారరా.. జగన్ సార్ అంటూ ప్రశ్నించడం కనిపించింది.ఏడాది కిందట చనిపోయిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి బుధవారం పల్నాడు పరామర్శ యాత్ర చేసిన వైసీపీ అధినేత జగన్ రేపు సినిమా చూపిస్తానంటూ.. అక్కడ వ్యాఖ్యలు చేశారు. అన్నట్లుగానే ఆయన ఇవాళ సినిమా చూపించేశారు. ఓ సినిమా అంతసేపు సాగిన రెండు గంటల ప్రెస్‌మీట్‌లో అల్లు అర్జున్‌లా అభినయం కూడా చేశారు. రప్ప.. రప్పమని నరుకుతామని మా వాళ్లు సరదా పడితే తప్పేంటని ప్రశ్నించారు. జగన్ మోహనరెడ్డి ఈ మధ్య కాలంలో ప్రజల్లోకి ఎక్కువుగా వస్తున్నారు. పర్యటనలు కూడా బాగానే చేస్తున్నారు. అయితే ఈ పర్యటనల్లో కార్యకర్తల ఉత్సాహం శృతి మించుతోంది. పెద్ద సంఖ్యలో ఆయన్ను చూడటానికి వస్తున్న కార్యకర్తలు కొంత ఆవేశాన్ని ప్రదర్శిస్తున్నారు. జగన్ తెనాలి, పొదిలి పర్యటనల్లో అలాగే జరిగింది. నిన్న పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని రెంటపాళ్ల తమ కార్యకర్త విగ్రహావిష్కరణ పర్యటనలో ఇది ఉత్సాహం మరింత ముదిరింది. ఈ సారి ఏకంగా టీడీపీ కార్యకర్తలను హెచ్చరిస్తూ.. చాలా మంది ప్లకార్డులు, ఫ్లెక్సీలను పట్టుకుని వచ్చారు. తొక్కి పడేస్తాం.. రప్ప.. రప్ప నరికేస్తాం.. అంటూ ఉన్న ఫ్లెక్సిలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. అలాంటి ఫ్లెక్సి పట్టుకున్న రవితేజ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు తన పర్యటన సందర్భంగా నమోదు అవుతున్న కేసులపై వైఎస్‌ఆర్‌సీపీ అధినేత జగన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫ్లెక్సీలు ప్రదర్శించిన వారిపై కేసులు గురించి జగన్ ప్రెస్‌మీట్ లో ప్రస్తావ-నకు వచ్చింది. దానిపై ఆయన స్పందించిన తీరు ఎలా ఉందో చూడండి..ఈ మొత్తం విషయాన్ని చూస్తే దీనిపై జగన్ ఎలా రియాక్ట్ అవ్వాలో ముందుగానే ప్రిపేర్ అయినట్లుగా కూడా అనిపిస్తుంది. ఫ్లెక్సీలో ఉన్న డైలాగ్‌ను జర్నిస్టులతో బిగ్గరగా అనిపించడమే కాకుండా.. ఆయన కూడా పలికి.. అదొక సినిమా డైలాగ్ అని అలా అంటే తప్పేంటని అంటున్నారు. జగన్ గారు.. మీరు 16 ఏళ్ల నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు? ఐదేళ్లు ముఖ్యమంత్రి.. మరో ఐదేళ్లు ప్రతిపక్షనేత.. ఓ పెద్ద పార్టీకి నేతృత్వం వహిస్తున్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం ఉండటం సహజమే.. వాళ్లని ఉత్తేజితుల్ని చేయడానికి ఇంకేదైనా మాట్లాడటం కూడా మంచిదే.. కానీ.. ఇలా హింసాత్మక ఘటనలు ప్రేరేపించేలా.. ఓ కార్యకర్త చేసిన పనిని ఓ సినిమా డైలాగుతో వత్తాసు పలకడం కరెక్టేనా.. అదొక సినిమా డైలాగ్ అని సింపుల్‌గా తీసేసే విషయమా..? అయితే పోలీసులు అరెస్ట్ చేసిన వ్యక్తి తెలుగుదేశానికి చెందిన వాడేనని అతనికి పార్టీ సభ్యత్వం కూడా ఉందని వైఎస్సార్సీపీ ఆరోపించింది. ఈ విషయాన్ని జగన్ ముందు ప్రస్తావించినప్పుడు.. అంటే తెలుగుదేశం వాళ్లు కూడా ఆ రేంజ్‌లో చంద్రబాబును తిడుతున్నారు అన్నారు. అయితే టీడీపీ మాత్రం అరెస్టైన యువకుడు వైసీపీ సానుభూతిపరుడే అని.. కేవలం టీడీపీ కార్యకర్తలకు వచ్చే జీవితబీమా పాలసీని పొందడానికి కార్డు తీసుకున్నాడని వివరణ ఇచ్చింది. అతను ఏ పార్టీ వ్యక్తి అయినప్పటికీ ఆ వ్యాఖ్యలు సమర్థించదగ్గవైతే కాదు. కార్యకర్తల దూకుడుని జగన్ సమర్థిస్తున్నారా.. లేక మరింత రెచ్చగొడుతున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన వైఖరిని చూసిన తర్వాతే వాళ్లు మరింతగా రెచ్చిపోతున్నట్లుగా ఉంది. కార్యకర్తలను కాపాడుకోవడానికి.. వాళ్ల అరెస్టును తప్పు పట్టడాన్ని ఎవ్వరూ తప్పునరు. కానీ ఈ వ్యాఖ్యలను సమర్థించడం ఎంత వరకూ సబబు.. ఇప్పుడే కాదు. జగన్ మోహనరెడ్డి వ్యవహారశైలి ఇంతకు ముందు కూడా ఇలాగే ఉంది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగి చాలా మందికి గాయాలైతే.. నా మీద అభిమానం ఉన్నోళ్లు చేసి ఉంటారులే అన్నారు.తెనాలిలో ఘటన విషయంలో వైసీపీ రాజకీయంగా ఓ స్టాండ్ తీసుకుని ఉండొచ్చు... ఆ విషయంలో పోలీసుల తప్పు ఉండొచ్చు కానీ.. ఆ మొత్తం వ్యవహారాన్ని జగన్ ప్రొజెక్టు చేసిన తీరు.. ఆయన పర్యటన.. ఆయనకు సంపూర్ణ ఆమోదాన్ని ఇవ్వలేదు. తెనాలి యువకులపై రౌడీషీట్లు ఉండటం.. వాళ్లు చేసిన పనులు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో రౌడీషీటర్లకు, గంజాయి బ్యాచ్‌కు మద్దతిస్తున్నారన్నట్లుగా ఆ వ్యవహారంపై కామెంట్లు వచ్చాయిజగన్ ఒక్కరే అలాగే వ్యవహరిస్తున్నారా.. మిగిలన వాళ్లు తీవ్ర వ్యాఖ్యలు చేయడం లేదా.. అనొచ్చు.. కానీ.. ఈ స్థాయిలో సమర్థనలు లేవు. చంద్రబాబు, లోకేష్ కూడా పలుమార్లు పోలీసులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. లోకేష్ ఎన్నికలకు ముందు చేసిన ప్రసంగాలు చాలా వరకూ పోలీసుల విషయంలో బెదిరింపు ధోరణిలోనే ఉండేవి. అయితే తప్పు చేసిన పోలీసుల గురించే అని ఆయన వివరణ ఇచ్చారు. జగన్ మోహనరెడ్డి కూడా మొదట్లో పోలీసుల గురించ అంతకంటే తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఓ దశలో గుడ్డలూడదీసి కొట్టిస్తాం అని కూడా కామెంట్లు చేశారు. కానీ ఆ తర్వాత కాస్త తగ్గి తప్పు చేసిన పోలీసుల గురించి అంటూ.. సవరించుకున్నారు. ఏమైనా .జగన్ సమర్థనపై మాత్రం అంత సానుకూలత అయితే రావడం లేదు.

# లోకల్ బాడీ ఎలక్షన్స్ కు ప్రిపేర్...

ఏలూరు, జూన్ 21, ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు మామూలుగా లేవు. ఇక వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, పంచాయతీలు ఇలా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీలు, వైసీపీ అమితుమీ తేల్చుకోవడానికి సిద్ధమయ్యాయి. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పెద్దగా ఇబ్బంది ఉండదు. అందులో పార్టీ సింబల్ ఉండదు. కాకపోతే పార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలిచి సర్పంచ్, ఉప సర్పంచ్ లుగా ఎన్నికవుతారు.

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మాత్రం ఖచ్చితంగా పార్టీ సింబల్ ఉండటం, బీఫారాలు కూడా ఉండటంతో వీటి ఫలితాలు అధికార, విపక్ష పార్టీలు రాజకీయాలపై ఒక అంచనాకు వచ్చేందుకు అవకాశముంటుంది. సహజంగానే అధికార పార్టీకి... స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. మరో నాలుగేళ్లు అధికారంలో ఉండటంతో అధికార పార్టీ వైపు ప్రజలు కూడా మొగ్గు చూపుతారు. అధికార పార్టీకి చెందిన వారు ఎన్నికయితే తమ సమస్యలను పరిష్కరిస్తారని భావించి అటు వైపు చూస్తారు. అయితే ఏపీ రాజకీయాలను నమ్మలేం. ప్రజల్లో ఉన్న అసంతృప్తి, సంతృప్తి పాళ్లను కొలమానంగా దీనిని పరిగణనలోకి తీసుకోవడానికి కూడా వీలులేదు. వైసీపీ హయాంలో జరిగిన స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రజలు వైసీపీ వైపు మొగ్గు చూపారు. దాదాపు అన్ని కార్పొరేషన్లను వైసీపీ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీల్లో తాడిపత్రి మినహాయిస్తే అన్నింటిని ఫ్యాన్ పార్టీ గెలుచుకుంది.

పంచాయతీలంటే వైసీపీ అనుకూలురే ఎన్నికయ్యారు... మానవతను పెంపొందించే సామూహిక ప్రక్రియ వైసీపీ, టీడీపీ నేతల ధీమా.... అయితే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ ఫలితాలతో కూటమి ప్రభుత్వం తేలిపోవడం ఖాయమని ధీమాగా ఉన్నారు. కానీ టీడీపీ నేతల్లో ఏ మాత్రం బెరుకు, భయం లేదు. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీల్లో ఎక్కువ భాగం అమలుచేయడంతో పాటు ఇంకా కొన్నింటిని అమలు చేయడానికి రెడీ అవుతుండటంతో ఎన్నికల సమయానికి తమకు గ్రౌండ్ అనుకూలంగా మారుతుందని టీడీపీ నేతలు లెక్కలు వేసుకుంటు?న్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ నియోజకవర్గం, జిల్లాల పరిధిలో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో క్లీన్ స్వీప్ చేస్తామన్న నమ్మకం పసుపు పార్టీ నేతల్లో ఉంది. అనేక అంశాలు ప్రభావితంచేసే... కానీ అనేక అంశాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పనిచేస్తాయని చెప్పక తప్పదు. ఇచ్చిన హామీలు అమలయిన వారు హ్యాపీగా ఉంటారు. అమలు కాని వారు అసంతృప్తిగా ఉంటారు. పథకాలు దక్కని వారు ఖచ్చితంగా అధికార పార్టీపై అసహనంతో ఉంటారు. దక్కిన వారు మళ్లీ అధికార పార్టీ గుర్తుపైనే ఓటేస్తారు.

అయితే అధికారంలో ఉన్న పార్టీ ఏ మేరకు పథకాలను అందించింది? ఎంత అభివృద్ధి ఆ ప్రాంతంలో ఈ ఏడాదిలో సాధించింది? అన్న దానిపైనే ఎక్కువగా స్థానికసంస్థల ఫలితాలు ఆధారపడి ఉంటాయి.

మరొక వైపు అధికార పార్టీకి ఎటూ అధికారం అడ్వాంటేజీగా ఉంటుంది. అందుకే వచ్చే ఏడాది జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు జనం నుంచి సౌండ్ ఎలా వస్తుందన్నది చూడాల్సి ఉంది.

అయితే ఈ ఫలితాలు సాధారణ ఎన్నికలకు ప్రభావితం చేయలేవని స్పష్టంగా చెప్పొచ్చు. ఎందుకంటే నాలుగేళ్ల సమయం ఉంది కాబట్టి.

# ఏపీకి కాగ్నిజెంట్...

విశాఖపట్టణం, జూన్ 21, ఏపీకి మరో ఐటి దిగ్గజ సంస్థ రానుంది. త్వరలో కార్యకలాపాలను ప్రారంభించింది. ఏపీ ప్రభుత్వం సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నామమాత్రపు ధరకు భూమి కేటాయించేందుకు సిద్ధపడింది. చాలా రోజుల కిందట సంబంధిత సంస్థ ప్రతినిధులతో నారా లోకేష్ ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. దావోస్ పర్యటన సమయంలోనే ఈ ఒప్పందం జరిగినట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఆ దిగ్గజ సంస్థ రాకతో భారీగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అయితే ఇంతవరకు ఏపీ ప్రభుత్వం దీనిని ధ్రువీకరించలేదు. తెర వెనుక మాత్రం అంతా పూర్తయినట్లు సమాచారం. ఏపీకి ప్రముఖ ఐటీ కంపెనీగా గుర్తింపు పొందిన కాగ్నిజెంట్ వస్తున్నట్లు సమాచారం. విశాఖలో 1500 కోట్ల రూపాయలతో క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆ సంస్థ యాజమాన్యం ముందుకొచ్చింది. రూపాయి కంటే తక్కువ వరకు ఆ కంపెనీకి ఏపీ ప్రభుత్వం భూమి కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది.ఎనిమిది వేల ఉద్యోగాల కల్పన కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటుతో వచ్చే ఎనిమిదేళ్లలో ఎనిమిది వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఈ కంపెనీ 2029 మార్చినాటికి కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విశాఖను ఐటి హబ్ గా మార్చుతామని కూటమి ప్రభుత్వం చెప్పిన సంగతి తెలిసిందే. అందులో భాగంగానే కాగ్నిజెంట్ ఏర్పాటుకు మార్గం సుగమం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐటీ కంపెనీలకు విశాఖలో భూములు కేటాయించారు. ఇప్పుడు కాగ్నిజెంట్ సైతం విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో కాపులుప్పాడలో 21.31 ఎకరాల భూమిని కాగ్నిజెంట్ కోరినట్లు సమాచారం. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు ధరకే కేటాయించినట్లు తెలుస్తోంది.ఆ మధ్యన దావోస్ పెట్టుబడుల సదస్సుకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ వెళ్లారు. ఆ సమయంలోనే మంత్రి నారా లోకేష్ కాగ్నిజెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రవికుమార్ ను కలిశారు. విశాఖ వంటి అభివృద్ధి చెందుతున్న నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. అయితే అప్పట్లోనే సానుకూలత వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కాగ్నిజెంట్ ప్రతినిధులు విశాఖ వచ్చి పరిస్థితులను అధ్యయనం చేశారు. ఇక్కడ క్యాంపస్ ఏర్పాటుకు అనువుగా ఉందని గుర్తించినట్లు సమాచారం. దీంతోనే కాగ్నిజెంట్ కంపెనీ ఏర్పాటుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.విశాఖ నగరం ఐటి హబ్ గా మారుతుంది. ఎప్పటికే టీసీఎస్ కంపెనీకి భూముల కేటాయింపు విషయంలో ఏపీ క్యాబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. విశాఖలో టిసిఎస్ ఏర్పాటు కోసం ఏకంగా 21.16 ఎకరాల భూమిని కేవలం 99 పైసలకే కేటాయించినట్లు నిర్ణయించింది. ఏడాదికి కేవలం 99 పైసల లీజు మాత్రమే ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఇటీవల జరిగిన క్యాబినెట్ భేటీలో దీనిపైనే ఆమోదం తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలకు సంబంధించి అనుసరిస్తున్న ఫార్ములాను ఏపీలో కొనసాగించేందుకు నిర్ణయించారు. ఇప్పుడు కాగ్నిజెంట్ కంపెనీ ఏర్పాట్లు సైతం ప్రభుత్వం అదే తరహా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్.. వరంగల్ కు తరలింపు



శంషాబాద్ హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు.తరువాత వరంగల్ కు తరలించారు. ఆయనపై బీఎన్ఎస్ సెక్షన్ 308(2), 308(4), 352 కింద కేసులు నమోదుచేశారు. కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించే అవకాశం ఉంది. మనోజ్ రెడ్డి అనే వ్యాపారిని రూ.50 లక్షలు ఇవ్వాలంటూ బెదిరించాడని అతని భార్య సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు.

# ఇప్పటికీ 52 శాతం కూటమికి జై

విజయవాడ, జూన్ 21, కూటమి ప్రభుత్వం ఎలా పని చేస్తోంది? తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని చేపట్టిన సర్వే ఫలితాలను రైజ్ సంస్థ ప్రకటించింది. 175 అసెంబ్లీ సీట్లతో పాటు 25 పార్లమెంట్ సీట్లలోనూ టార్జా పరిస్థితులను వివరిస్తూ ప్రవీణ్ పుల్లట నేతృత్వంలోని రైజ్ సర్వే సంస్థ గత కొద్ది రోజులుగా సర్వే చేపట్టింది. ..కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకుంది. రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి సమయంలో ప్రతి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి? ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది? కూటమి ప్రభుత్వం ఎలా పని చేస్తోంది? తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని చేపట్టిన సర్వే ఫలితాలను రైజ్ సంస్థ ప్రకటించింది. 175 అసెంబ్లీ సీట్లతో పాటు 25 పార్లమెంట్ సీట్లలోనూ టార్జా పరిస్థితులను వివరిస్తూ ప్రవీణ్ పుల్లట నేతృత్వంలోని రైజ్ సర్వే సంస్థ గత కొద్ది రోజులుగా సర్వే చేపట్టింది. ఇప్పటివరకు రీజియన్ల వారీగా ఫలితాలను ప్రకటించిన ప్రవీణ్ పుల్లట. ఇప్పుడు సమగ్రంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను, సర్వేలో తేలిన అంశాలను వెల్లడించారు. ప్రభుత్వంతో పాటు ప్రభుత్వ పెద్దల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం, ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరు వంటివి ఈ సర్వేలో వెల్లడయ్యాయి.ప్రభుత్వ పనితీరుకు సంబంధించి ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చింది. కూటమి ప్రభుత్వ పనితీరు బాగుందని 52.8% ప్రజలు అభిప్రాయపడ్డారు. బాగాలేదని 26%.. ఫర్వాలేదని 21.2% ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ పనితీరు బాగుందని అడిగితే.. కూటమి ప్రభుత్వ పనితీరు బాగుందని 51%, వైసీపీ ప్రభుత్వ పనితీరు బాగుందని 38 శాతం మంది అభిప్రాయపడ్డారు. మరో 11 శాతం మంది మాత్రం చెప్పలేమని చెప్పేశారు. ఎక్కువ సంక్షేమం అందించిన సీఎం జగన్ అని 52%, చంద్రబాబు అని 48 శాతం మంది చెప్పారు. కూటమి ఎమ్మెల్యేల పనితీరు గురించి అడిగితే బాగుందని కేవలం 28 శాతం మంది చెప్పడం విశేషం. 64 శాతం మంది బాగాలేదని తేల్చి చెప్పడం గమనార్హం. ఏ సీఎం హయాంలో అభివృద్ధి ఎక్కువగా జరిగిందని అడిగితే చంద్రబాబు అని 59%, జగన్ అని మరో 41 శాతం మంది చెప్పారు. అమరావతిపై అభిప్రాయం అడిగితే దానిపైన ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారని 78% మంది, రాజధాని అభివృద్ధి చెందాలని మరో 22 శాతం మంది తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్ర మంత్రివర్గంలోఆరుగురు మంత్రుల తీరు బాగుందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, లోకేష్, నారాయణ, రామానాయుడు, పయ్యావుల కేశవ్ పనితీరు బాగుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అచ్చెనాయుడు, ఆనం రామనారాయణరెడ్డి పనితీరు పర్వాలేదని చెప్పారు. కానీ పదిమంది మంత్రుల పనితీరు బాగాలేదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అందులో కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్, పార్థసారథి, దూల బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్ రెడ్డి, సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ ఉన్నారు.

ఎంపీల విషయానికి వస్తే..

ఎంపీల పనితీరుకు సంబంధించి గ్రీన్ జోన్లో తొలి స్థానంలో పెమ్మసాని చంద్రశేఖర్, రెండో స్థానంలో కింజరాపు రామ్మోహన్ నాయుడు, మూడో స్థానంలో బైరెడ్డి శబరి, నాలుగో స్థానంలో కేసినేని చిన్ని, ఐదో స్థానంలో లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆరో స్థానంలో పుట్టా మహేష్, ఏడో స్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ గురుమూర్తి ఉన్నారు. ఆరెంజ్ జోన్ లో బాలసౌరి, శ్రీ భరత్, పురందేశ్వరి, కలిశెట్టి అప్పలనాయుడు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, దగ్గుమల్ల ప్రసాదరావు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీఎం రమేష్, శ్రీనివాస వర్మ, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, హరీష్ మాధుర్ ఉన్నారు. రెడ్ జోన్ లో మాగుంట శ్రీనివాసుల రెడ్డి, తెన్నేటి కృష్ణ ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ, వైయస్ అవినాష్ రెడ్డి, తనుజారాణి, బస్తిపాటి నాగరాజు ఉన్నారు.

గ్రీన్ జోన్

ఎమ్మెల్యేల విషయానికి వస్తే గ్రీన్ జోన్లో 32 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో ఇచ్ఛాపురం, టెక్కలి, బొబ్బిలి, అనకాపల్లి, భీమిలి, గాజువాక, నర్సీపట్నం, పాయకరావుపేట, విశాఖ తూర్పు, అమలాపురం, మండపేట, పిఠాపురం, రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, గోపాలపురం, పాలకొల్లు, ఉండి, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు, మంగళగిరి,పొన్నూరు, కొండేపి, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, చంద్రగిరి, పలమనేరు, కుప్పం, పుంగనూరు, పులివెందుల, హిందూపూరం, ఉరవకొండ, బనగానపల్లి నియోజకవర్గాలు సేఫ్ జోన్ లో ఉన్నాయి.

ఆరెంజ్ జోన్

90 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆమదాలవలస , ఎచ్చెర్ల,పలాస, గజపతినగరం, నెల్లిమర్ల, సాలూరు, కురుపాం, విజయనగరం, రాజాం,ఎస్ కోట, చోడవరం, పెందుర్తి, విశాఖ నార్త్,విశాఖ వెస్ట్, ప్రత్తిపాడు, అనపర్తి,జగ్గంపేట, కొత్తపేట, ముమ్మిడివరం, పెద్దాపురం, రంపచోడవరం, తుని, అచంట, దెందులూరు, కైకలూరు, నరసాపురం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, తణుకు, గన్నవరం, జగ్గయ్యపేట, మచిలీపట్నం, మైలవరం, నందిగామ, నూజివీడు, పామర్రు,, పెడన, పెనమలూరు, విజయవాడ వెస్ట్, బాపట్ల, చిలకలూరిపేట, గురజాల, వినుకొండ, మాచర్ల, రేపల్లె,తాడికొండ, తెనాలి, వేమూరు, దర్శి,అద్దంకి, పర్చూరు, కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొండపాలెం, ఒంగోలు,ఆత్మకూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి, చిత్తూరు, మదనపల్లె, నగరి, పీలేరు,తంబళ్లపల్లె, జమ్మలమడుగు, కడప,కమలాపురం,, మైదుకూరు, ప్రొద్దుటూరు, రాజంపేట, రాయచోటి, ధర్మవరం, కదిరి, కళ్యాణదుర్గం, మడకశిర, పెనుకొండ,పుట్టపర్తి, రాప్తాడు, రాయదుర్గం, తాడిపత్రి,డోన్, కర్నూలు, మంత్రాలయం, నందికొట్కూరు, నంద్యాల,పత్తికొండ, శ్రీశైలం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు ఉన్నాయి.

రెడ్ జోన్

53 నియోజకవర్గాలు నిలిచాయి. నరసన్నపేట, పాతపట్నం, శ్రీకాకుళం, చీపురుపల్లి, పార్వతీపురం, పాలకొండ, అరకు, మాడుగుల,పాడేరు, విశాఖ సౌత్, ఎలమంచిలి, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, గన్నవరం, రాజానగరం, రామచంద్రపురం, రాజోలు, భీమవరం, చింతలపూడి, కొవ్వూరు, పోలవరం, ఉంగటూరు, అవనిగడ్డ, గుడివాడ, తిరువూరు, గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, ప్రతిపాడు, సత్తెనపల్లి, నరసరావుపేట, పెదకూరపాడు, చీరాల, సంతనూతలపాడు, గూడూరు, కావలి, ఉదయగిరి, సూళ్లూరుపేట,జీడి నెల్లూరు, పూతలపట్టు, సత్యవేడు, శ్రీకాళహస్తి, తిరుపతి, బద్వేలు, రైల్వేకోడూరు, అనంతపురం అర్బన్,సింగనమల, గుంతకల్, ఆదోని, ఆళ్లగడ్డ, ఆలూరు, కోడుమూరు, పాణ్యం ఉన్నాయి.

# టక్కోలు గ్రామంలో ఘనంగా యోగ దినోత్సవం



సిద్దవటం మండలం టక్కోలు గ్రామ సచివాలయం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.టీడీపీ పార్ల మెంట్ అధ్యక్షులు శ్రీ జగన్ మోహన్ రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.

పంచాయతీ కార్యదర్శి నాగలింగేశ్వర్ రెడ్డి, స్థానిక సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాగముని రెడ్డిరు మాట్లాడుతూ యోగ మన ప్రాచీన సంపద. దీని వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. ప్రతి ఒక్కరు దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలి. ముఖ్యమంత్రి దృష్టిలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యోగకు ప్రత్యేక స్థానం ఉంది," అని పేర్కొన్నారు. ఇతరులతో కలిసి యోగ చేయడానికి వచ్చిన గ్రామ ప్రజలకు ఆయన స్వయంగా అల్పాహారం అందజేశారు. గ్రామస్థులు, యువత ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించి, యోగాన్ని తమ జీవితాల్లో భాగం చేసుకోవాలని సంకల్పించుకున్నారు.

# యోగా గిన్నీస్ రికార్డు

విశాఖపట్టణం, జూన్ 21, ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడించాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.

# యోగాంధ్రకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్

విశాఖపట్నం విశాఖ ఆర్కే బీచ్ లో నిర్వహించిన 'యోగాంధ్ర' కార్య క్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. సూరత్ యోగా రికార్డు(1.5 లక్షల మంది)ను విశాఖ యోగాంధ్ర బ్రేక్ చేసింది. బీచ్ రోడ్లో 26 కి.మీ. మేర యోగాసనాలు వేసేందుకు ఏర్పాట్లు చేయగా.. 3 లక్షల మందికి పైగా పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. 45 నిమిషాల పాటు సీఎం మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ సహా రాష్ట్ర, కేంద్ర మంతులు యోగాసనాలు చేశారు.

# యోగా విరామ బటన్

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది పాల్గొన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేసి.. యోగాంధ్రలో పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, ప్రపంచ భాగస్వామ్యానికి మాధ్యమంగా మారాలని, ప్రతి దేశం, సమాజం యోగాను తమ జీవన విధానంలో, ప్రభుత్వ విధానంలో భాగంగా చేసుకోవాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు శు భాకాంక్షలు తెలిపిన ఆయన, యోగా కేవలం వ్యాయామం కాదని, అదొక జీవన విధానమని అన్నారు. "యోగా అంటే సరళంగా చెప్పాలంటే కలపడం. ఇది ప్రపంచాన్ని కలిపింది" అని ఆయన తెలిపారుయోగా ప్రపంచాన్ని కలిపింది. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. ఇది మనతోనే సాధ్యమైంది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది జీవనశైలిని యోగా మార్చింది. నేవీకి చెందిన నౌకల్లో యోగాసనాలు వేస్తున్నారు. యోగా అందరి కోసం. ప్రగతి, ప్రకృతి సంగమస్థలి విశాఖ నగరం. చంద్రబాబు, పవన్, లోకేష్‌కు అభినందనలు. వన్ ఎర్త్.. వన్ హెల్త్ థీమ్‌తో ఈ సారి యోగా డే జరుపుకుంటున్నాం. ప్రపంచంతో మనం అనుసంధానం కావడానికి యోగా ఉపయోగపడుతుంది.అందరి క్షేమమే నా కర్తవ్యమని భారతీయ సంస్కృతి నేర్పుతుంది. ప్రపంచం ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటుంది. ఈ పరిస్థితుల్లో యోగా శాంతికి తోడ్పడుతుంది. యోగా మనలో మానవత్వం పెంచుతుంది. వ్యక్తిగత క్రమశిక్షణకు యోగా ఒక అద్భుత సాధనం. నేను నుంచి మనం అనే భావనకు తీసుకెళ్లే ఆయుధం. ఒబేసిటీ అనేది ప్రపంచానికి పెద్ద సమస్య. తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలను 10 శాతం తగ్గించాలి. యోగాను ఒక ఉద్యమంలా తీసుకెళ్లాలి. అందరికి యోగాతో ప్రతి రోజు మొదలవ్వాలి." అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి భారతదేశం ఒక తీర్మానాన్ని సమర్పించిన రోజును గుర్తు చేసుకున్నారు. చాలా తక్కువ సమయంలో, ప్రపంచంలోని 175 దేశాలు మన దేశంతో నిలబడ్డాయి. నేటి ప్రపంచంలో ఈ ఐక్యత మరియు మద్దతు సాధారణ సంఘటన కాదు" అని ఆయన అన్నారు. సమకాలీన కాలంలో భౌగోళిక రాజకీయ అశాంతి మరియు ప్రాంతీయ అస్థిరతను ప్రస్తావిస్తూ, మోదీ "యోగా మనకు శాంతి దిశను ఇస్తుంది" అని అన్నారు. "మానవాళికి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేయడానికి మరియు తిరిగి సంపూర్ణంగా మారడానికి యోగా ఒక విరామ బటన్" అని ఆయన అన్నారు. యోగాను శతాబ్దాల నుంచి ఋషులు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం, ప్రపంచం మొత్తం యోగా ప్రాముఖ్యతను అర్థం చేసుకుంది. దానిని అంగీకరించింది. నేడు, దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు యోగాభ్యాసం ద్వారా తమను తాము ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. యోగా బరువు తగ్గడానికి ఒక మార్గం మాత్రమే కాదు. యోగాభ్యాసం సమయంలో, అనేక రకాల ఆసనాలు, కార్యకలాపాలు చేస్తుంటారు. ఇది ఒక వ్యక్తికి శారీరకంగా, మానసికంగా ప్రయోజనం చేకూరుస్తుంది.క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీర నొప్పి, శరీర భంగిమ, అనేక ఆరోగ్య సమస్యలు మెరుగుపడతాయి. బహుశా అందుకే నేటి కాలంలో, పిల్లల నుంచి వృద్ధుల వరకు, ప్రతి ఒక్కరూ తమ ఫిట్‌నెస్ దినచర్యలో యోగాను చేర్చుకోవడానికి ఇష్టపడతారు. కానీ మీరు యోగా నుంచి నిజంగా ప్రయోజనాలను పొందుతున్నారో లేదో తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం. కాబట్టి ఈ వ్యాసంలో ఇప్పుడు మనం యోగా వల్ల కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం.మీరు యోగాను క్రమం తప్పకుండా, సరిగ్గా సాధన చేసినప్పుడు, అది మీ శరీరం వశ్యతను మెరుగుపరుస్తుంది. మీ కీళ్ళు, కండరాలలో కదలిక పరిధి పెరుగుదలను మీరు గమనించవచ్చు. మీ కాలి వేళ్లను తాకడం, వెనుకకు వంగడం లేదా గతంలో కష్టంగా అనిపించిన భంగిమలను చేయడం మీకు సులభం అనిపించవచ్చుమీరు క్రమం తప్పకుండా యోగా సాధన చేసినప్పుడు, అది మీ శరీర భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇప్పుడు మీరు మీ భంగిమ గురించి ఎక్కువ ఆలోచించాల్సిన అవసరం లేదు. కానీ మీరు నిలబడటం లేదా నిటారుగా కూర్చోవడం అవసరం. మీ వెన్నెముక అమరిక మెరుగుపడుతుంది. మీరు వంగడం వంటి సమస్య నుంచి కూడా దూరం అవుతారు. అంతే కాదు, శరీర భంగిమ సరిగా లేకపోవడం వల్ల కలిగే మెడ నొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలను కూడా దూరం చేస్తుంది. యోగా సాధన ప్రారంభించినప్పుడు, కొన్ని రోజుల్లోనే మీలో మార్పును మీరు అనుభూతి చెందడం ప్రారంభిస్తారు. యోగా ఆరోగ్యానికి మేలు చేసినప్పుడు, కొన్ని సానుకూల మార్పులు కనిపించడం ప్రారంభిస్తాయి. ఉదాహరణకు, ఇది శరీర శక్తి స్థాయిని పెంచుతుంది. మీరు రోజంతా మరింత చురుకుగా ఉంటారు. మీరు త్వరగా అలసిపోయినట్లు లేదా బలహీనంగా అనిపించదు. యోగాభ్యాసం ప్రారంభించినప్పుడు, అది మీ జీర్ణవ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. మీ జీర్ణ అవయవాలకు మంచి మసాజ్ ఇచ్చే అనేక యోగాసనాలు ఉన్నాయి.

ఇది రక్త ప్రసరణ, ఆక్సిజన్‌ను కూడా మెరుగుపరుస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఒక వ్యక్తి మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తక్కువగా ఎదుర్కోవలసి ఉంటుంది. మీ ప్రేగు కదలిక మునుపటి కంటే మెరుగ్గా ప్రారంభమైతే, మీరు యోగాభ్యాసం నుంచి ప్రయోజనాలను పొందుతున్నారని అర్థం.

# మళ్లీ స్విస్ బ్యాంకు వైపు చూపు

న్యూఢిల్లీ, జూన్ 21, (న్యూస్ పల్స్) స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచుకునే డబ్బు ఏడాదిలో భారీగా పెరిగిపోయింది. 2024లో మూడింతలు పెరిగి 3.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే సుమారు రూ. 37,600 కోట్లకు చేరింది. ఇది 2023లో 1.04 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే రూ. 9,771 కోట్లు మాత్రమే. 2021 తర్వాత అత్యధికం అని రికార్డులు చెబుతున్నాయి. ఆ సంవత్సరం భారతీయుల డబ్బు 3.83 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే సుమారు రూ. 30,500 కోట్లు స్విస్ బ్యాంకుల వద్ద ఉంది. అయితే ఆ తర్వాత ఒక్క సారిగా భారతీయులు స్విస్ బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేశారు. 2023లో 70 శాతం తగ్గిపోయింది. కానీ ఇప్పుడు అనూహ్యంగా పెరుగుతోంది. స్విస్ బ్యాంకుల్లో భారతీయ డబ్బు వివిధ రూపాల్లో ఉందని నివేదికలు చెబుతున్నాయి. 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు అంటే సుమారు రూ. 3,675 కోట్లు కస్టమర్ డిపాజిట్ల ద్వారా ఉన్నాయి. ఇతర బ్యాంకుల ద్వారా స్విస్ బ్యాంకుల్లోకి వచ్చిన 3.02 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లుగా తేల్చారు. 2022లో 427 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లతో పోలిస్తే ఇలాంటి డిపాజిట్లు భారీగా పెరిగాయి. ట్రస్ట్‌ల ద్వారా 41 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు జమ అయ్యాయి. బాండ్లు, సెక్యూరిటీలు, ఇతర ఆర్థిక సాధనాల ద్వారా 135 మిలియన్ స్విస్ ఫ్రాంక్‌లు బ్యాంకుల్లో జమ అయ్యాయి. కస్టమర్ డిపాజిట్లు మొత్తం డబ్బులో కేవలం పదో వంతు మాత్రమే , మిగిలినవి ప్రధానంగా బ్యాంకింగ్ ఛానళ్లు, ఆర్థిక సంస్థల ద్వారా డిపాజిట్ అయ్యాయి. భారతదేశంలోని స్విస్ బ్యాంకుల బ్రాంచ్‌లు , ఇతర ఆర్థిక సంస్థల ద్వారా ఎక్కువగా డిపాజిట్లుఅవుతున్నాయి. : స్విట్జర్లాండ్ అధునాతన ట్రస్ట్ చట్టాలు సంపన్న కుటుంబాలు తమ ఆస్తులను ఆఫ్‌షోర్ ని ద్వారా అంటే బినామీల ద్వారా డిపాజిట్ చేసుకుని రక్షించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. ఇలాంటి వాటిని "నల్లధనం"గా ప్రకటించే చట్టాలు స్విస్ లో లేవు. భారత నివాసులు స్విట్జర్లాండ్‌లో ఉంచిన ఆస్తులు చట్టబద్ధమైనవిగానే భావిస్తున్నారు. 2018 నుండి భారత్ మ, స్విట్జర్లాండ్ మధ్య ఆటోమేటిక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఒప్పందం అమలులో ఉంది. అప్పటి నుంచి స్విస్ బ్యాంకులకు సంబంధించిన సమాచారం కేంద్రానికి వస్తోంది. స్విస్ బ్యాంకుల్లో విదేశీ క్లైంట్ల మొత్తం నిధులు 2024లో 977 బిలియన్ స్విస్ ఫ్రాంక్‌లకు, 2023లో 983 బిలియన్ నుండి స్వల్పంగా తగ్గాయి. అత్యధికంగా యూకే , యూఎస్ , వెస్ట్ ఇండీస్ కు చెందిన వారు స్విస్ బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారు. భారత్ 2023లో 67వ స్థానం నుండి 2024లో 48వ స్థానానికి పెరిగింది. స్విస్ బ్యాంకులో అకౌంట్ ఉండటం అంటే.. భారత్ లో నల్లధనం దాచుకోవడానికేనని అనుకుంటారు. రాజకీయ నేతలు అలా ప్రచారం చేశారు. అయితే ఇందులో ఎంత నల్లధనం ఉందన్నది మాత్రం ఎవరికీ తెలియదు.

స్విస్ నేషనల్ బ్యాంక్ డేటా ప్రకారం, కొవిడ్ మహమ్మారి సమయంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు గణనీయంగా పెరిగాయి. ఈ డిపాజిట్లు పది సంవత్సరాల గరిష్ఠ స్థాయి 602 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లను తాకాయి. అయితే కొవిడ్ ముగిసిన తర్వాత స్విస్ బ్యాంకులో మళ్లీ భారతీయుల డిపాజిట్లు తగ్గడం ప్రారంభించాయి. 2023లో 309 మిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉన్నాయి. 2024లో అవి 37 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు పెరిగి 346 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు చేరుకున్నాయి. ఈ వార్షిక పెరుగుదల ఉన్నప్పటికీ గత దశాబ్ద కాలంలో డిపాజిట్లు తగ్గాయి. అయితే, స్విస్ బ్యాంకులో భారతీయుల డిపాజిట్లు మాత్రమే కాదు. ప్రపంచంలోని అనేక ఇతర ప్రధాన ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి.

యూకే జాతీయుల డిపాజిట్లు 2015లో 44 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 2024 నాటికి 31 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.

చైనా దేశస్థుల డిపాజిట్లు కూడా తగ్గుముఖం పట్టాయి. 5.01 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల నుంచి 4.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.

భారత్ పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశీయుల కూడా స్విస్ బ్యాంకులో డిపాజిట్లను తగ్గించారు.

గత పదేళ్లలో స్విస్ బ్యాంకుల్లో పాకిస్థాన్ జాతీయుల డిపాజిట్లు భారీగా తగ్గాయి. పాకిస్థాన్ దేశస్థుల డిపాజిట్లు 2015లో 947 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లుగా ఉన్నాయి. కానీ 2024 నాటికి 241 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు గణనీయంగా తగ్గాయి. డిపాజిట్లలో దాదాపు 75 శాతం తగ్గుదల కనిపించింది.

బంగ్లాదేశ్ జాతీయుల విషయంలో కూడా ఇదే ధోరణి కన్పించింది. స్విస్ బ్యాంకుల్లో బంగ్లా దేశీయుల డిపాజిట్లు 2015లో 48 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉన్నాయి. 2024లో కేవలం 12.6 మిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి. దాదాపు 73 శాతం డిపాజిట్లు తగ్గాయి.

సౌదీ అరేబియా పౌరుల డిపాజిట్లు గత పదేళ్లలో దాదాపు సగానికి తగ్గాయి. 2015లో 8.3 బిలియన్ స్విస్ ఫ్రాంక్ ల డిపాజిట్లు ఉండేవి. అవి 2024 నాటికి 4.8 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు తగ్గాయి.

అమెరికన్ జాతీయుల డిపాజిట్లలో కూడా భారీ తగ్గుదల కనిపించింది. స్విస్ బ్యాంకుల్లో వారి డిపాజిట్లు 2015లో 64.2 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లు ఉండేవి. 2024 నాటికి అవి 24.4 బిలియన్ స్విస్ ఫ్రాంక్ లకు పడిపోయాయి. దాదాపు 62 శాతం తగ్గుదల కనిపించింది.

స్విస్ నేషనల్ బ్యాంక్ విడుదల చేసిన డేటా ప్రకారం, స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్న విస్తృత ధోరణి కనిపించింది. నిబంధనలను కఠినతరం చేయడం, పెరిగిన పరిశీలన, అంతర్జాతీయ ఆర్థిక పారదర్శకత నిబంధనలలో మార్పులు వంటి వివిధ కారణాల వల్ల స్విస్ బ్యాంకుల్లో విదేశీ డిపాజిట్లు తగ్గుతున్నాయి.

గత దశాబ్దంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయుల డిపాజిట్లు తగ్గాయి. అయితే, 2021లో కొవిడ్ సమయంలో డిపాజిట్లలో తాత్కాలిక పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత మళ్లీ డిపాజిట్లు తగ్గుముఖం పట్టాయి.

# యుద్ధాలను ఆపేశక్తి యోగాకే ఉంది

విశాఖపట్టణం, జూన్ 21యోగా కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపిందని, యోగాకు వయసుతో పనిలేదన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, యోగా చేయడం ద్వారా యుద్ధాలు సైతం ఆగిపోతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాఖలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు.

నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగాను అనుసరిస్తున్నారు. ప్రపంచానికి భారత్ అందించిన విలువైన కానుక యోగా అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం విశాఖపట్నంలో నిర్వహించిన భారీ యోగా కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ప్రధాని మోదీతో పాటు ఏపీ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు, పలువురు రాష్ట్ర మంత్రులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ఒక స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేశారు.ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు మరియు ఒలింపిక్ క్రీడలలో యోగాను చేర్చడానికి తన కార్యాలయాలను ఉపయోగించాలని ఆయన ప్రధాని మోదీని సీఎం చంద్రబాబు కోరారు. "యోగాలో వివిధ అంశాలలో ప్రపంచ పోటీ ప్రారంభమైంది. సెప్టెంబర్లో యోగా సూపర్ లీగ్ ప్రారంభం కావడం నాకు సంతోషంగా ఉంది" అని ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఈ భారీ యోగా దినోత్సవంలో విశాఖపట్నం నగరంలోని ఆర్కే బీచ్ నుండి భోగాపురం వరకు 26 కిలోమీటర్ల పొడవైన కారిడార్‌లో 3 లక్షలకు పైగా ప్రజలు పాల్గొన్నారు.ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ, జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి భారతదేశం ఒక తీర్మానాన్ని సమర్పించిన రోజును గుర్తు చేసుకున్నారు. "చాలా తక్కువ సమయంలో, ప్రపంచంలోని 175 దేశాలు మన దేశంతో నిలబడ్డాయి. నేటి ప్రపంచంలో ఈ ఐక్యత మరియు మద్దతు సాధారణ సంఘటన కాదు" అని ఆయన అన్నారు. సమకాలీన కాలంలో భౌగోళిక రాజకీయ అశాంతి మరియు ప్రాంతీయ అస్థిరతను ప్రస్తావిస్తూ, మోదీ "యోగా మనకు శాంతి దిశను ఇస్తుంది" అని అన్నారు. "మానవాళికి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం చేయడానికి మరియు తిరిగి సంపూర్ణంగా మారడానికి యోగా ఒక విరామ బటన్" అని ఆయన అన్నారు.

ఒలింపిక్స్ లో యోగానే చేర్చాలి

భారతీయ మూలాలున్న యోగా నేడు ప్రపంచ వ్యాప్తమైంది, ప్రపంచానికి మనం అందించిన గిఫ్ట్ యోగా అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. యోగాంధ్ర ట్రెండ్ సెట్టర్‌గా మారిందని, నెల రోజుల కృషికి ఫలితం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు.

తెలుగు వారికి విశాఖలోని ఆర్క్ బీచ్‌లో యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ థీమ్‌తో 11వ ఇంటర్నేషనల్ యోగా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ కృషి వల్ల నేడు భారత్‌లోనే కాదు ప్రపంచమంతా యోగా ఫేమస్ అయింది. ఐక్యరాజ్యసమితి సహకారంతో యోగాను ఇంటర్నేషనల్ యోగా డే అయ్యేలా చేశారు మోదీ. యోగాను గ్లోబల్ వెల్ నెస్ మూమెంట్‌గా చేశారు.175 దేశాల్లో 12 లక్షల ప్రాంతాల్లో యోగా చేస్తున్నారు. మతం, భాషా, ప్రాంతాలతో సంబంధం లేకుండా మొత్తం 10 కోట్ల మందికి పైగా యోగా చేస్తున్నారు. ఏపీలోనూ 2.17 కోట్ల మందికి పైగా యోగా కోసం ఎన్‌రోల్ చేసుకున్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖ సాగర తీరాన జరుపుకోవడం ఆనందంగా ఉంది. యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గుతుంది. కాన్ఫిడెన్స్ పెరుగుతుంది. అనారోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుంది.

యోగా డే ఇంత ఘనంగా నిర్వహించుకోవడానికి మనకు అవకాశం ఇచ్చిన ప్రధాని మోదీ ధన్యవాదాలు. విశాఖ వేదికగా 3 లక్షలకు పైగా మంది యోగాసనాలు వేస్తున్నారు. 1.7 కోట్ల సర్టిఫికెట్లు అందజేయనున్నాం. 22 వేల మంది ట్రైబల్ స్టూడెంట్స్ ఒకేసారి సూర్యనమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించారు. సెప్టెంబర్ నెలలో యోగా సూపర్ లీగ్ ప్రారంభించనున్నాం. ఏసియా గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్, ఒలింపిక్ గేమ్స్ లో యోగాను చేర్చే ప్రయత్నం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరుతున్నారు. రోజూ ఓ గంట యోగా చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ప్రతిరోజూ కొంత సమయం యోగా చేస్తే ఎన్నో అద్భుతాలు చేయవచ్చు. యోగా అనేది మన నాగరికత సాధించిన గొప్ప విజయాల్లో ఒకటి. యోగా, నేచురోపతి, ఆయుర్వేదానికి మోదీ ప్రాముఖ్యత కల్పిస్తున్నారు. వన్ ఎర్త్, వన్ హెల్త్ స్పిరిట్‌ను ముందుకు తీసుకెళ్తాం. ఈ ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప బహుమతుల్లో యోగా ఒకటి. యోగా శరీరం, మనస్సు మధ్య సమతౌల్యం ఏర్పరుస్తుంది. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. ప్రధాని మోదీ సంకల్పించిన యోగా ఉద్యమాన్ని మనం కొనసాగించి ఆరోగ్యకర రాష్ట్రాన్ని, దేశాన్ని తయారుచేద్దామని' సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్, జూన్ 21, తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమాన సేవలకు కేంద్రంగా ఉన్న శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం భారీ విస్తరణకు సిద్ధమవుతోంది. ప్రయాణికుల రద్దీ, విమాన రాకపోకలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో.. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఈ విమానాశ్రయాన్ని సుమారు రూ.14,000 కోట్లతో విస్తరించాలని యోచిస్తోంది. రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ కనెక్టివిటీకి ఒక కీలక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ బృహత్తర ప్రాజెక్ట్ ను చేపడుతున్నారు. ఈ విస్తరణ.. నగరం ఆర్థిక వృద్ధికి, ప్రపంచ వేదికపై దాని స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి గణనీయంగా దోహదపడనుంది. 2008లో ప్రారంభమైన శంషాబాద్ విమానాశ్రయం.. అతి తక్కువ కాలంలోనే భారతదేశంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయాలలో ఒకటిగా మారింది. దీని ప్రస్తుత సామర్థ్యం పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యకు సరిపోవడం లేదు. హైదరాబాద్, దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ కేంద్రంగా మారడంతో.. అంతర్జాతీయ, దేశీయ ప్రయాణాల డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో.. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని సిద్ధం చేయడానికి విస్తరణ అవసరమని గుర్తించింది. ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా.. ప్రయాణికుల సౌకర్యార్థం ఒక కొత్త టెర్మినల్, విమానాల రాకపోకలను సులభతరం చేయడానికి ఒక అదనపు రన్‌వేను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ నూతన మౌలిక సదుపాయాలు విమానాశ్రయం కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. వచ్చే ఏడాది ప్రారంభంలోనే విస్తరణ పనులను మొదలుపెట్టి.. 2029 నాటికి వాటిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కాలపరిమితిలో.. పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి ఉఊఎంఒ కృషి చేయనుంది. రూ.14,000 కోట్ల భారీ పెట్టుబడి కేవలం మౌలిక సదుపాయాల పెంపుదలకు మాత్రమే పరిమితం కాదు.. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై బహుముఖ సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. విమానాశ్రయం విస్తరణ పనుల ద్వారా ప్రత్యక్షంగా.. పరోక్షంగా వేలాది మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నిర్మాణ రంగం, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, ఇతర అనుబంధ పరిశ్రమలకు ఇది ఊతమిస్తుంది. అంతేకాకుండా.. మెరుగైన వాయు కనెక్టివిటీ పర్యాటక రంగానికి, వాణిజ్య కార్యకలాపాలకు, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడుతుంది. ఈ విస్తరణ ప్రాజెక్టులో సుస్థిరత అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ అనుకూల సాంకేతికతలు, స్మార్ట్ ఎయిర్‌పోర్ట్ ఫీచర్లను ఉపయోగించి భవిష్యత్ అవసరాలకు ధీటుగా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దాలని జీఎంఆర్ భావిస్తోంది. రానున్న పదేళ్లలో హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తుల్లో ఒకటిగా మారాలనే లక్ష్యంతో ఈ విమానాశ్రయం విస్తరణ ఒక కీలకమైన సాధనంగా నిలుస్తుంది. ఇది హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో మరింత ప్రముఖంగా నిలుపుతుంది.

# కొండా కాంట్రవర్సీ..

వరంగల్, జూన్ 21,వరంగల్ కు చెందిన కొండా మురళి ఫ్యామిలీ ఎక్కడ ఉన్నప్పటికీ కాంట్రవర్సీకి కేరాఫ్ గా ఉంది. కొండా సురేఖ మంత్రి పదవిలో ఉంటూ కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇటీవల అనేక సందర్భాల్లో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వివాదంగా మారాయి. టాలీవుడ్ హీరోల కుటుంబం పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నాడు పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టాయి. అదే సమయంలో తర్వాత మంత్రులుగా ఉన్న వాళ్లు లంచాలు తీసుకోనిదే ఏ పనిచేయరని చేసిన వ్యాఖ్యలు కూడా సొంత పార్టీలో నేతలకు కన్నెర్రకు కారణమయ్యాయి. ఇక తాజాగా కొండా మురళి చేసిన వ్యాఖ్యలతో మరోసారి కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది. సొంత పార్టీ నేతలనే కొండా మురళి లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు. పార్టీ మారిన నేతలపై... కొండా మురళి వరంగల్ లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సిగ్గుంటే పార్టీ మారినప్పుడు పదవులుకు రాజీనామాలు చేయాలని చేసిన వ్యాఖ్యలు సూటిగా తగిలిన నేతలు రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నారు. సుదీర్ఘకాలంగా మంత్రిగా పనిచేశానని చెప్పుకునే నేతలు వారు గతంలో పనిచేసిన పార్టీలను భ్రష్టు పట్టించారన్నారు. నాడు తెలుగుదేశం లో చంద్రబాబు నాయుడిని, తర్వాత బీఆర్ఎస్ లో కేసీఆర్ ఓటమికి కారణమయ్యారని కొండా మురళి కడియం శ్రీహరిని ఉద్దేశించి అన్నారని ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి దీనిని కూడా ఆగం చేస్తున్నారని ఆయన చేసిన వ్యాఖ్యలు కడియం శ్రీహరితో పాటు రేవూరి ప్రకాశ్ రెడ్డి, బస్వరాజు సారయ్య వంటి వారు కొండా మురళి వ్యాఖ్యలకు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యం సన్నిహితులే.. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి కూడా కొండా మురళి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 75 ఏళ్ల ముసిలోడు పరకాలకు వచ్చాడని, దరిద్రమైన నాయకుడని, నా రెండు కాళ్లు పట్టుకుని గెలిపించమని అడిగితే తాను సాయం చేశానని కొండా మురళి అన్నారు. అంతటితో ఆగకుండా వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తన కూతురు సుస్మిత ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని, తాను కూడా ఎమ్మెల్సీ అవుతానని, కొండా సురేఖ కూడా వరంగల్ తూర్పు నుంచి పోటీ చేస్తారని కొండా మురళి తనకు తానే టిక్కెట్లను డిక్లేర్ చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. దీంతో ఈరోజు కొండా మురళి తమపై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కడియం శ్రీహరి, నాయని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశమై హైకమాండ్ కు ఫిర్యాదు చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. మొత్తం మీద మరోసారి కొండా కుటుంబం ట్రబుల్ లో పడిందనే చెప్పాలి.

# పర్యాటక, విహార కేంద్రంగా చర్లపల్లి చెరువు..

హైదరాబాద్, జూన్ 21,హైదరాబాద్‌లోని జలవనరుల పునరుజ్జీవనానికి, పట్టణ సౌందర్యాన్ని పెంపొందించే లక్ష్యంతో.. హైదరాబాద్ డెవలప్‌మెంట్ అండ్ రీడెవలప్‌మెంట్ అథారిటీ ( హైడ్రా) చర్లపల్లి చెరువుపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో, జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా చర్లపల్లి చెరువును సందర్శించారు. ఈ సందర్శన.. తదనంతర సమావేశం 58 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును ఆధునీకరించి పర్యాటక, విహార కేంద్రంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేశాయి. చర్లపల్లి చెరువు దాని చుట్టూ ఉన్న పరిసరాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోలేదు. అయితే.. హైడ్రా కమిషనర్ రంగనాథ్, జైళ్లశాఖ అధికారులతో పాటు స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులతో కలిసి ఈ చెరువు ఆధునీకరణపై సమగ్రంగా చర్చించారు. చెరువు చుట్టూ ఉన్న నీటి ప్రవాహ మార్గాలైన 'ఇన్‌లెట్', 'అవుట్‌లెట్'లను పరిశీలించిన రంగనాథ్.. చెరువులో నీరు పరిశుభ్రంగా ఉండటం, జీవవైవిధ్యానికి గణనీయమైన అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది పర్యావరణ పరిరక్షణకు, స్థానిక జీవావరణ వ్యవస్థకు ఎంతగానో తోడ్పడుతుంది. ఈ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా.. చర్లపల్లి చెరువు చుట్టూ బలోపేతమైన కట్టను నిర్మించి, పకడ్బందీగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఇరు శాఖల అధికారులు నిర్ణయించారు. ఇది ఆక్రమణల నుంచి చెరువును కాపాడటమే కాకుండా, భవిష్యత్తులో స్థానికులకు ఒక సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుంది. చర్లపల్లి చెరువును కేవలం నీటి వనరుగా మాత్రమే కాకుండా.. ఒక ఆకర్షణీయమైన పర్యాటక, విహార కేంద్రంగా అభివృద్ధి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా.. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి (వాకింగ్ పాత్‌వే) ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా.. చెరువు పరిసరాల్లో అందమైన మినీ పార్కులు, విశాలమైన పచ్చదనం కోసం చెట్లు, సందర్శకుల కోసం సౌకర్యవంతమైన సీటింగ్ సౌకర్యం కల్పించనున్నారు. భద్రతను పెంపొందించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఇవన్నీ పూర్తయితే చర్లపల్లి చెరువు కేవలం స్థానికులకు మాత్రమే కాకుండా.. హైదరాబాద్నగరవాసులకు ఒక ముఖ్యమైన విహార కేంద్రంగా మారుతుందని అధికారులు ఆశిస్తున్నారు. హైడ్రా తెచ్చిన సంబురం.. పండగే పండగ..చెరువు అభివృద్ధికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ను రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి కమిషనర్ రంగనాథ్ సూచించారు. ఈ డీపీఆర్ ప్రాజెక్టు అమలు, నిధుల వినియోగం, కాలపరిమితిపై స్పష్టమైన మార్గదర్శకాలను అందిస్తుంది. చర్లపల్లి చెరువు ఒక గొలుసుకట్టు చెరువుల వ్యవస్థలో భాగం. హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట వంటి చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరు చేరుతుంది. అంతేకాకుండా.. చెరువుకు మురుగు నీరు కలవకుండా నిరోధించడానికి ఒక ప్రత్యేక డైవర్షన్ నాలా కూడా ఉంది. ఇది చెరువు నీటి స్వచ్ఛతను కాపాడుతుంది. ఈ ప్రాజెక్టు అమలుకు నిధుల సేకరణలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు కీలక పాత్ర పోషించనున్నాయి. చర్లపల్లి ప్రాంతంలోని పరిశ్రమల ప్రతినిధులు ఈ చెరువు అభివృద్ధి కోసం ఊఖీ కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నట్లు జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా తెలిపారు. ఇది ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పట్టణ అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టడానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది. పారిశ్రామిక సంస్థలు తమ సామాజిక బాధ్యతను గుర్తించి, స్థానిక పర్యావరణ పరిరక్షణకు, ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ముందుకు రావడం ప్రశంసనీయం. చర్లపల్లి చెరువు పునరుజ్జీవన ప్రాజెక్టు హైదరాబాద్ నగరంలో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ, పౌర సౌకర్యాల పెంపుదలకు ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా నిలుస్తుందని ఆశిస్తున్నారు.

# సిటీలో పెరగనున్న మరిన్ని హోటల్స్

హైదరాబాద్, జూన్ 21, హైదరాబాద్‌లో ఆతిథ్య రంగం అభివృద్ధి చెందుతోంది. రానున్న ఏడేళ్లలో దాదాపు 25 స్టార్ హోటళ్లు, రిసార్ట్‌లు నగరంలో ప్రారంభం కానున్నాయి. ఐటీ, ఫార్మా రంగాల అభివృద్ధి కారణంగా అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రూట్, జీనోమ్ వ్యాలీ ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా ఉండనున్నాయి. దీని ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది. హైదరాబాద నగరం విశ్వనగరంగా? రూపుదిద్దుకుంటుంది. ఇప్పటికే ఇక్కడ పలు అంతర్జాతీయ స్థాయి కంపెనీలు.. వాటి బ్రాంచ్‌లను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా మిస్ వరల్డ్ పోటీల నిర్వహణతో హైదరాబాద్ పేరు మరోసారి మార్మోగిపోయింది. అనేక అంతర్జాతీయ కార్యక్రమాల నిర్వహణకు నగరం వేదికగా మారుతుంది. వైద్య, ఐటీ, ఫార్మా రంగాలకు సంబంధించి హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. అలానే మెడికల్ టూరిజంలో భాగంగా.. మెరుగైన వైద్యం కోసం ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ఎందరో హైదరాబాద్‌కు తరలి వస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని.. అంతర్జాతీయంగా పేరున్న పలు హోటళ్లు, దేశీయంగా ఆతిథ్య రంగంలో ఉన్న సంస్థలు.. హైదరాబాద్‌లో తమ బ్రాంచ్‌లను విస్తరించేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇందుకోసం డెవలపర్లతో ఒప్పందాలు కుదుర్చుంటున్నాయి. ఈ క్రమంలో రానున్న 5-7 ఏళ్లలో హైదరాబాద్‌లో 25 వరకు స్టార్ హోటళ్లు, రిసార్ట్‌లు ప్రారంభం కాబోతున్నాయి. ఆ వివరాలు.ఐటీ, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్.. వాటికి సంబంధించి సమావేశాలు, కాన్ఫరెన్స్‌లకు ప్రధాన వేదికగా మారుతుంది. ఇటీవల నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీల కోసం వివిధ దేశాలకు చెందిన అందాల భామలు, స్పాన్సర్లు, ఇతర ప్రముఖులు వందల సంఖ్యలో హైదరాబాద్‌కు తరలి వచ్చారు. అంతేకాక ఈమధ్య కాలంలో విదేశాల నుంచి ఐటీ కంపెనీల సీఈవోలు, క్లయింట్లు తరచుగా ఇక్కడి బ్రాంచ్‌లను పరిశీలించడానికి వస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో వారు కోరుకున్న స్టార్ హోటళ్లలో రూమ్స్ దొరకక ఇబ్బంది పడుతున్నారు. ఇక భవిష్యత్తులో ఇలాంటి అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకుని.. పలు హోటల్ గ్రూపులు విస్తరణకు రెడీ అవుతున్నాయి. దీంతో రానన్న 5-7 ఏళ్లలో హైదరాబాద్‌లో 25 వరకు స్టార్ హోటల్స్ , రిసార్ట్‌లు రాబోతున్నాయి. దీని వల్ల ఉపాధి పెరిగే అవకాశం కూడా ఉంది. ఇక వీటిల్లో ఎక్కువ సంఖ్యలో రిసార్ట్‌లు, స్టార్ హోటల్స్.. ఐటీ కారిడార్ ఏరియా, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రూట్, శామీర్‌పేట జీనోమ్ వ్యాలీతో పాటుగా మరికొన్ని ప్రముఖ ప్రాంతాల్లో ప్రారంభం కాబోతున్నాయి. 2030-2032 నాటికి ఇవన్నీ ప్రారంభం అయి.. ఐదు వేలకుపైగా గదులు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే హిల్టన్ హోటల్ అండ్ కన్వెన్షన్, రాడిసన్, కాంటినెంటల్, ఐటీసీ, తాజ్ వివాంటా, జేడబ్ల్యూ మారియట్ వంటి హోటళ్లు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, బుద్వేల్, శంకర్‌పల్లి ప్రాంతాల్లో తమ శాఖలను విస్తరింపచేసే ఆలోచనలో ఉన్నాయని తెలుస్తోంది. కనుక ఆ ఏరియాలకు డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది అంటున్నారు.

# పాలమూరులో డిఫెన్స్ ప్రాజెక్టు

మహబూబ్ నగర్, జూన్ 21, మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతిష్టాత్మక రక్షణ రంగ ప్రాజెక్ట్ ఏర్పాటు పై ఆశలు రేకెత్తుతున్నాయి. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరణకు దేవరకద్ర మండలంలో అవకాశాలను పరిశీలిస్తున్నారు శాస్త్రవేత్తలు, అధికారులు. ఇందుకోసం ప్రభుత్వ తరఫున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రంలో మరో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్... అక్కడ ఏర్పాటుకు స్థల పరిశీలనగడచిన కొన్నేళ్లుగా దేశ రక్షణ వ్యవస్థను బలోపేతంపై భారత్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు.

ఆపరేషన్ సింధూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ లోని బాలాపూర్ లో ఈ క్షిపణుల తయారీ యూనిట్ నెలకొల్పబడి ఉంది. దీన్ని విస్తరించాలనే ప్రణాళికలో భాగంగా స్థలాల కోసం అన్వేషణ సాగుతోంది. అయితే ఈ నెల 18న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిధులను కోరారు. డిఫెన్స్ కారిడార్ ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలు అనుకూలమైనవన్నారు.

ఇప్పటికే హైదరాబాద్ లో పలు డిఫెన్స్ సంస్థలున్న నేపథ్యంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను సైతం విస్తరించాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వ తరఫున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. అలా సమావేశం ముగిసి మూడు రోజులు గడవకు ముందే బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. ఆఖీఆఒ జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డా, జైతీర్థ్ జోషి, ఆఖీఆఒ డైరెక్టర్ డా,జీ.ఏ శ్రీనివాస్ మూర్తి, బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా, జీ. ఎ.ఎస్ సాంబశివప్రసాద్ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి, బస్వాయిపల్లి గ్రామ శివారులోని భూముల పరిశీలించారు. వీరికి తోడుగా స్థానిక ఎమ్మెల్యే జీ మధుసూధన్ రెడ్డి సైతం భూముల పరిశీలనలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంటుందని భావించారు. ఔఊ 44, ఔఊ 167 కు మధ్యలో ఉన్న ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయి. అయితే పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు చెప్పారు. ఇక తాజా స్థల పరిశీలనతో హైదరాబాద్ ? బెంగళూరు డిఫెన్స్ కారిడార్ మళ్ళీ తెరపైకి వచ్చింది.

ప్రస్తుతం స్థల పరిశీలన జరిగిన ప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు జరిగితే డిఫెన్స్ కారిడార్ కు వేగంగా అడుగులు పడే అవకాశం ఉంది. మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. మిస్సైల్ కు అవసరమయ్యే విడిభాగాలు తయారీకి సంబంధిత ఓూఒఇ పరిశ్రమలు అవసరం ఉంటుంది. దీంతో ఇలాంటి వాటితో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే ఆస్కారం ఉంది. ఇక బ్రహ్మోస్ క్షిపణిని భారత బ్రహ్మాస్త్ర గా భావిస్తారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణుల్లో బ్రహ్మోస్ ఒకటి. తక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రువుల యాంటీ మిస్సైల్ సిస్టమ్ లకు దొరక్కుండా దూసుకుపోతాయి. బ్రహ్మోస్ క్షిపణుల్లో నాలుగు రకాలు భారత్ వద్ద ఉన్నాయి. ఉపరితలం నుంచి ఉపరితలం, ఆకాశం నుండి ఉపరితలం, సముద్రం నుండి ఉపరితలం, నీటి అడుగు నుంచి అంటే జలాంతర్గాముల నుంచి ఉపరితలానికి ప్రయోగించగలవి. ఈ బ్రహ్మోస్ క్షిపణులు ధ్వని వేగం కంటే 2.8 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకుపోతాయి.

## యాక్సిడెంట్ జోన్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి ఆనం

ఆత్మకూరు జాతీయ రహదారి నుంచి అనుసముద్రంపేటకు వెళ్లే రోడ్డు దర్గా ఆర్చి వద్ద యాక్సిడెంట్ జోన్ ప్రాంతాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలను అధికారులు మంత్రికి వివరించారు. భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన అన్ని ముందస్తు చర్యలపై అధికారులతో మంత్రి చర్చించారుఏ. దర్గా రోడ్డులో స్పీడ్ బ్రేకర్లు, జాతీయ రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారుఏ.

# కొండా దంపతుల పై నేతలు తిరుగుబాటు



వరంగల్, జూన్ 21, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. ఇన్నాళ్లు నివురు గప్పిన నిప్పులా ఉన్నా కోల్డ్‌వార్ కొండా మురళీ వ్యాఖ్యలతో ఇప్పుడు బహిర్గతమైంది. మంత్రి కొండా సురేఖతో ఎమ్మెల్యేలకు కొనసాగుతున్న పొలిటికల్ గ్యాప్‌ను మాజీ ఎమ్మెల్సీ మురళీధర్‌రావు వ్యాఖ్యలు బహిర్గతం చేస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య గత కొద్దిరోజులుగా చాటుమాటుగా సాగుతున్న రాజకీయ కుట్రలు.. ఇప్పుడు ప్రత్యక్షంగా విమర్శలు చేసుకునే స్థాయికి చేరుకున్నాయి.వరంగల్ కాంగ్రెస్ పార్టీలో కొండా దంపతులు వర్సెస్ ఇతర నేతలన్నట్లుగా పరిస్థితి మారింది. మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత కొండా మురళి స్వంత పార్టీ ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యల పై ఆపార్టీ ఎమ్మెల్యేలు, నేతలు హన్మకొండ లోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాసంలో సమావేశమయ్యారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీకి కొండా దంపతులు పెద్ద సమస్యగా మారారు. మంత్రిగా ఉండి పార్టీకి డ్యామేజ్ అయ్యేలా కొండా సురేఖ తరచూ మాట్లాడుతూంటారు. ఆమె వల్ల ప్రభుత్వం తో పాట ?ఇతర మంత్రులకూ సమస్యలు వస్తున్నాయి. తాజాగా కొండా మురళి కూడా రెచ్చిపోతున్నారు. గురువారం ఆయన అనుచరులతో సమావేశం పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరిలతో పాటు ఇతర కాంగ్రెస్ నేతల్ని కించ పరుస్తూ మాట్లాడారు. కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికీ పోదని చాలెంజ్ చేశారు.కొండా దంపతుల వ్యవహారం రాను రాను గీత దాటిపోతూండటంతో.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆపార్టీ ఎమ్మెల్యేలు, నేతలు హన్మకొండ లోని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాసంలో సమావేశమయ్యారు. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నేతలపై వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇప్పటి వరకూ కొండా దంపతులను భరిస్తున్నామని .. ఇక తమ వల్ల కాదని వారు తేల్చేశారు. త్వరలో పార్టీ ఇంచార్జి మీనాక్షి నరాజన్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కొండ దంపతులు కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, పార్టీకి నష్టం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు కోరారు.కొండా దంపతులు ఏ పార్టీలో ఉన్నా ఇదే సమస్య. వారు ఎవరితోనూ సఖ్యతగా ఉండరు. ఆధిపత్యం అంతా తమదే ఉండాలని అనుకుంటారు. గతంలో ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు అయిన వేం నరేందర్ రెడ్డిని కూడా బెదిరించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు పార్టీ నేతలంతా కలిసి కొండా సురేఖకు వ్యతిరేకంగా మారడంతో.. వారికి ఇక ముఖ్యమంత్రి అటు ప్రభుత్వ పరంగా.. ఇటు పార్టీ పరంగా ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు తగ్గిపోయాయి. ఇప్పటికే మెదక్ ఇంచార్జ్ మంత్రిగా ఉన్న ఆమెను తొలగించారు.మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, నేతలపై వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కొండా దంపతులను భరిస్తున్నామని, ఇక బరించలేమని నాయిని అన్నారు. త్వరలో పార్టీ ఇంచార్జి మీనాక్షి నరాజన్ కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కొండ దంపతులు కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, పార్టీకి నష్టం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు కోరారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నివాసంలో సమావేశమైన వారిలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజ్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతోపాటు ముఖ్యనేతలు అన్నారు.

**మంత్రి వర్సెస్ ఎమ్మెల్యేలు**

కొద్దిరోజులుగా మంత్రి కొండా సురేఖకు మంత్రి వర్గం నుంచి ఉద్వాసన పలుకుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందుకు ఇటీవల జరిగిన కొన్ని ఘటనలను ఉదాహరిస్తూ పార్టీకి చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు ఈ ప్రచారం సాగిస్తున్నట్లుగా కొండా వర్గం భావిస్తూ వస్తోంది. అయితే ఇటీవల కొండా మురళీకి వరంగల్ డివిజన్ పోలీసులు ఎస్కార్ట్ ఇవ్వడాన్ని తప్పుబట్టిన కాంగ్రెస్ పార్టీకే చెందిన ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది. సదరు పోలీసులకు సీపీ సన్ ప్రీత్‌సింగ్ మెమోలు జారీ చేయడంతో ఈ పరిణామం రాజకీయ రంగు పులుముకుంది. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ కార్పోరేటర్‌పై అత్యాచారం యత్నం, అట్రాసిటీ కేసు నమోదు కావడం వెనుక ఆయన అనుచరవర్గం నేతలు ఉన్నారని, ఈ విషయంపై ఓ సీనియర్ ప్రజాప్రతినిధి సీపీనికలవడం, తదుపరి సీఎం రేవంత్ రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్లారు. ఈ పరిణామం వరంగల్ తూర్పులో మరింత పొలిటికల్ హీట్‌ను పెంచేసింది. కొండా దంపతులు ఆధిపత్యం ప్రదర్శించే వైఖరితో వ్యవహరిస్తున్నారనే వైఖరితో మిగతా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు సైతం వారి నియోజకవర్గాలకు ఆహ్వానించడం లేదు. అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రికి ఆహ్వానం పలకకపోవడం, పార్టీ సమావేశాల్లోనూ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి సురేఖ ఎడమొహం, పెడమొహం అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. మంత్రి వర్సెస్ ఎమ్మెల్యేలుగా పరిస్థితి మారింది. వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనల సందర్భంగా మినహా ప్రత్యేకంగా జిల్లా మంత్రి హోదాలో సురేఖ ఉమ్మడి జిల్లా నియోజకవర్గ పర్యటనల్లో పాల్గొన్నది బహు తక్కువనే చెప్పాలి. ఇన్నాళ్లు కోల్డ్‌వార్ స్థాయిలోనే ఉన్న వర్గపోరు.. ఇప్పుడు ప్రత్యక్షంగా వేదికలపై విమర్శలు చేసే స్థాయి చేరుకుంది. మంత్రి సురేఖ పదవి పోతోందనే ప్రచారంపై కొండా మురళీధర్‌రావు ఇప్పుడు మాస్ వార్నింగ్‌లు ఇవ్వడంపై కాంగ్రెస్ పార్టీ నేతలను సైతం షాక్‌గా గురి చేసింది. ఇతర పార్టీల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు దమ్ముంటే రాజీనామాలు చేసి గెలవాలంటూ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలను ఉద్దేశించి సవాల్ విసిరారు. గెలిపించాలని తన కాళ్లు పట్టుకున్నాడంటూ పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డిపై వ్యాఖ్యనించారు. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం కొండా దంపతులపై ఫిర్యాదులు చేస్తూ వస్తున్నట్లు సమాచారం.కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పిస్తే ఆ స్థానంలో జిల్లా నుంచి సీనియర్లలో ఎవరో ఒకరికి అవకాశం లభిస్తుందన్న లక్ష్యంతో కూడా రాజకీయ కుట్ర జరుగుతోందన్న ఆరోపణలు కొండా వర్గం నేతల మధ్య జరుగుతుండటం గమనార్హం. గతంలో టీడీపీలో పనిచేసి.. ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న వారంతా కూడా ఒక కూటమిగా వ్యవహరిస్తున్నారని కొండా వర్గం నేతల నుంచి ఆరోపణలు వినిపిస్తుండగా, వీరిద్దరికి సీఎంకు అత్యంత సన్నిహితుడిగా ఉన్న మరో ముఖ్య నేత సహకరిస్తున్నారంటూ ఆరోపణలు చేస్తుండటం గమనార్హం. తెరవెనుక జరుగుతున్న పరిణామాల పర్యవసానమే.. కొండా మురళీధర్‌రావు ఆగ్రహావేశానికి కారణమన్న చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌లో పెరుగుతున్న వర్గపోరు ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందో వేచి చూడాలి.

# దమ్మాయిగూడ లో ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం

## ముఖ్య అతిధిగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.



మేడ్చల్ ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి భవాని ఫంక్షన్ హాల్ లో హత యోగ ఆశ్రమం స్థాపకులు శంకర చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ యోగ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ స్థానిక నాయకులు, జవహర్ నగర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర దృఢత్వానికి మానసిక ఉల్లాసనికి యోగ చాలా అవసరమని యోగ చేయడం వల్ల మనుషులు ఎక్కువ కాలం బ్రతికే ఆవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా యోగతో పాటు సరైన ఆహరం తీసుకోవాలని తెలిపారు.

# ఇంజనీరింగ్ అడ్మిషన్ల పై అవగాహన సదస్సు

హైదరాబాద్ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు వారి పిల్లలకు డబ్బులు సంపాదించి ఇస్తున్నారు తప్ప వారితో సమయాన్ని గడపడం లేదంటూ వ్యాఖ్యానించారు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి. నేడు జేఎన్టీయూ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ అడ్మిషన్లకు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యా మండలి మరియు జేఎన్టీయూ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలక్రిష్ణ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్ సెట్ లో విద్యార్థులకు వచ్చిన ర్యాంకులకు అనుగుణంగా వారు ఎన్నుకోవలసిన బ్రాంచ్ లతో పాటు కళాశాలలకు సంబంధించి ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకే ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు బాలకృష్ణారెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ అంటే కంప్యూటర్ సైన్స్ అనేలా ముద్ర పడిపోయిందని దానికి అనుగుణంగా ఉన్న కోర్ బ్రాంచెస్ లో కూడా అవకాశాలు ఎన్నో ఉన్నాయని దాని వైపు కూడా విద్యార్థులు తల్లిదండ్రులు చూడాలని అన్నారు. వెబ్ ఆప్షన్ల నమోదు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి వివరించారు. అదేవిధంగా ఇండస్ట్రీ ఇంట్రక్షన్ ప్రతినిధులు సైతం హాజరై ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయని దానిపైన సూచనలు చేశారు.

# భాగ్యనగరంలో బొగ్గు విక్రయ కేంద్రం

అదిలాబాద్, జూన్ 21, తెలంగాణలో చిన్న పరిశ్రమలే టార్గెట్ గా సింగరేణి యాజమాన్యం వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టింది. సింగరేణిలో ఏటా 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతోంది. తెలంణలోని థర్మల్ విద్యుత్ కేంద్రంతోపాటు ఇతర రాష్ట్రాలకు సింగరేణి నుంచి ఏటా బొగ్గు సరఫరా జరుగుతోంది. హైదరాబాద్ మహానగరంగా విస్తరించి, అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్నతరుణంలో, నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిశ్రమల నిర్వహణకు అవసరమైన బొగ్గు కోసం ఇన్నాళ్లు రామగుండం లేదా కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోంది. తక్కువ మొత్తంలో బొగ్గు అవసరమైనప్పటికీ , దూరప్రాంతం నుంచి సరఫరా చేసుకోవడంతో రవాణా ఖర్చులు వినియోగదారులకు భారంగా మారుతున్నాయి. ఈ ప్రభావం బొగ్గు విక్రయాలపై పడటంతో ఆశించిన స్థాయిలో సింగరేణిలో బొగ్గు విక్రయాలు జరగడంలేదు. దీనిపై దృష్టి సారించిన సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ బహిరంగ మార్కెట్ పై కన్నేసింది. బొగ్గు ఎగుమతులు భారీగా పెంచేందుకు భాగ్యనగరాన్ని టార్గెట్ చేసింది. అతి త్వరలో హైదరాబాద్‌లో సింగరేణి బొగ్గు విక్రయ కేంద్రం ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. తెలంగాణ రాజధానిలో విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా బొగ్గు అవసరాలకు ఇకపై హైదరాబాద్ చుట్టుప్రక్కల పరిశ్రమల నిర్వాహకులు రామగుండం, కొత్తగూడెం వెళ్లాల్సిన పనిలేదు. రవాణాఖర్చుల భారం భారీగా తగ్గుతాయి. హైదరాబాద్ విక్రయ కేంద్రంలోనే బొగ్గు అందుబాటులోకి రావడంతొ? విక్రయాలు ఊహించని స్థాయిలో పెరుగుతాయి. ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా బొగ్గు తరలించేదుకు టన్నుకు 1600 రూపాయలు ఖర్చవుతుంది. రైలు మార్గం ద్వారా తరలించేందుకు టన్నును 500 రూపాయలు అవుతుంది. భారీ మొత్తంలో బొగ్గును హైదరాబాద్ విక్రయ కేంద్రానికి తరలించి, అక్కడ నుంచి నేరుగా అమ్మకాలు జరపడం ద్వారా డిమాండ్ పెరగడంతోపాటు సరఫరా సులభతరం అవుతుంది. హైదరాబాద్ చుట్టు ప్రక్కల పరిశ్రమలతోపాటు సమీపంలోని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు రవాణా సదుపాయం ఎనీటైమ్ అందుబాటులో ఉంటుంది కాబట్టి విక్రయాలు ఊహించని ఊపందుకుంటాయి. ఇలా సింగరేణి చరిత్రలో గతంలో ఎన్నడూ లేనట్లుగా బహిరంగా మార్కెట్‌లో సింగరేణి బొగ్గు విక్రయాలు ప్రారంభించడం ద్వారా సింగరేణి సంస్థకు లాభాల పంట ఖాయమని యాజమాన్యం భావిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా విస్తరించిన వ్యాపారం ద్వారా వచ్చే లాభాల వల్ల సింగరేణి కార్మికులకు మేలు జరుగుతుందని, ఆర్థికంగా కార్మికులు బలోపేతం అయ్యేందుకు ఇది మంచి అవకాశం కావడంతో కార్మికుల నుంచి సైతం హర్షం వ్యక్తమవుతోంది. హైదరాబాద్ కేంద్రంగా బహిరంగ మార్కెట్‌లో బొగ్గు విక్రయం నిర్ణయం సరైనదే అయినప్పటికీ నాణ్యత విషయంలో జాగ్రత్తలు పాటించాలిని భావించింది సింగరేణి యాజమాన్యం. ఈ నేపథ్యంలో నాణ్యత తక్కువగా ఉండే జీ 14, జీ 15 బొగ్గు సరఫరా నిలిపివేయాలనే నిర్ణయం తీసుకున్నారు. క్వాలిటీ బొగ్గు జీ 13ను మాత్రమే బహిరంగ మార్కెట్ లోకి సరఫరా చేయాలని భావించారు.

ఇలా టార్గెట్ హైదరాబాద్ ద్వారా ఊహించని స్థాయిలో బొగ్గు విక్రయాలు పెరుగుతాయని సింగరేణి సంస్థ పూర్తి నమ్మకంతో ఉంది. సాధ్యమైనంత వేగంగా తెలంగాణ రాజధానిలో విక్రయ కేంద్రం ఏర్పాటు, బొగ్గు అమ్మకాలను ప్రారంభించడం ద్వారా బహిరంగ మార్కెట్ సింగరేణి సత్తా చాటేందుకు సిద్దమవుతోంది

# పటాన్ చెరు మైత్రి మైదానంలో యోగా దినోత్సం

## పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్ చెరు చరిత్రలోనే మొట్ట మొదటిసారి వేలాదిమందితో కలిసి సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 7 నుండి 09:00 గంటల వరకు పతాంజలి యోగ సమితి శిక్షకుల సౌజన్యంతో రెండున్నర గంటల పాటు వివిధ రకాల యోగా భంగిమలు ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరిని భాగస్వాములు అయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగ ప్రాముఖ్యతను తమ ఆసనాల ద్వారా వివరిస్తూ సంపూర్ణమైన ఆరోగ్య జీవనశైలికి యోగ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనిషి తన ఆరోగ్యం పై దృష్టి పెట్టకపోవడం మూలంగా మానసిక, శారీరక సమస్యలతో నిరంతరం బాధపడుతూ అనారోగ్యకరమైన జీవితాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో మైత్రి మైదానంలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మనిషి నిత్యం ఎదుర్కొనే మానసిక, ఆరోగ్య సమస్యలకు సర్వరోగ నివారిని యోగ అని అన్నారు. యోగాకు కులం మతం ప్రాంతం జాతి లేదని, ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమని తెలిపారు. యావత్తు ప్రపంచానికి భారతదేశం అందించిన మహోన్నత సాధనం యోగ అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, పతంజలి యోగాసమితి రాష్ట్ర అధ్యక్షులు పస్పరి శివుడు, యోగ గురువు శివకుమార్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగ ఆసనాలు చేయాలి

## తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.

వికారాబాద్ నిత్య జీవితంలో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతిరోజు యోగాసనాలు చేయడం వల్ల మనిషి ఆరోగ్యకరంగా ఉండడం జరుగుతుందని ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే తాను అనుకున్న విజయాలను సాధించవచ్చు అని తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ బ్యాక్ గ్రౌండ్ లో యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మరియు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, పుర ప్రముఖులతో, యువకులతో కలిసి యోగ ఆసనాలు వేశారు. సుమారు రెండు గంటల పాటు యోగ ఆసనాలను చేసారు. అనంతరం శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. నిత్య జీవితంలో యోగ ప్రతి ఒక్కరికి ముఖ్యమని అన్నారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ యోగ ఆసనాలు చేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే అనుకున్న విజయాలను సాధించవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ఆసనాలను ప్రతిరోజు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు ప్రభుత్వ అధికారులు తదితరులున్నారు

# యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలి

హైదరాబాద్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొత్తపేటలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొత్తపేటలోని వివిం హోమ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. యోగా ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ ఆయన మాట్లాడుతూ, “ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించాలంటే యోగా అత్యంత అవసరం. ఇది శరీరాన్ని గాక మనస్సును కూడా శాంతంగా ఉంచుతుంది” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, యోగా అభ్యాసకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా గురువుల నేతృత్వంలో భ్రమరీ ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ధ్యానం వంటి పలు ఆసనాలు అభ్యసించారు. యోగా కార్యక్రమాన్ని ప్రతిరోజూ జీవితంలో భాగంగా చేసుకోవాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వ్యాన్ కిందపడి బాలుడు మృతి



మేడ్చల్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో తులసి నగర్ స్కూల్ బస్సు కింద పడ్డ పది సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. జయశిత్ చౌహాన్ (10) సైకిల్ తొక్కుతూ ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో బాలుడిపైకి స్కూల్ బస్సు ఎక్కింది. గోకుల్ ఫ్లాట్స్ కి చెందిన క్వాంటం లీప్ స్కూల్ బస్సుగా స్థానికులు గుర్తించారు. మృతుని తండ్రి ముఖేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గత 35 సంవత్సరాలుగా కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ లోని తులసి నగర్ లో నివాసం ఉంటున్నారు. కాగా నిన్న సాయంత్రం అతని కుమారుడు జైషిద్ చౌహాన్ సైకిల్ తొక్కుతూ ఆడుకుంటున్న క్రమంలో ప్రమాద వశాత్తూ బస్సు కింద పడడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు జైహింద్ చౌహన్ వెన్నెముక విరిగిపోయిందని తెలుపగా వేరే హాస్పిటల్ తీసుకువెళ్ళే క్రమంలో అతను చనిపోయాడని, తన బాబు మరణానికి కారణమైన వారికి తగిన శిక్షపడేలా చేయమని వాపోయాడు.

# చిరస్మరణీయుడు ఎం.డి మునీర్

## -ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 21** సీనియర్ జర్నలిస్ట్ సింగరేణి జేఏసీ చైర్మన్ దివంగత ఎండి మునీర్ చిరస్మరియుడని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పాత్రికేయులు కొనియాడారు. శనివారం ప్రెస్ క్లబ్ లో మునీర్ అన్న యాదిలో సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. ముందుగా ఎం.డి మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు పోతుల పరంధాం కుమార్ మాట్లాడుతూ ఎండి మునీర్ ప్రజల మనిషి అని ప్రజా సమస్యలపై తన కలంతో ప్రశ్నించేవాడని అన్నారు. హెచ్ రవీందర్ మాట్లాడుతూ పాత్రికేయ వృత్తికే విలువలు నేర్పిన గొప్ప కలం యోధుడని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఢిల్లీకి సెగ తగిలేలా కార్మికుల పక్షాన నిలబడి తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ యోధుడని కొనియాడారు. ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ మందమర్రి అంటే మునీర్ మునీర్ అంటే మందమర్రి అన్న పేరు ఎప్పుడూ నిలిచే ఉంటుందన్నారు. సమకాలీన సమస్యలను వెలికి తీసే వార్తలు రాస్తూ సమాజ చైతన్యానికి పాటుపడ్డాడని ఆయన అన్నారు. మాజీ అధ్యక్షుడు గజ్జల చందర్ మాట్లాడుతూ నేటి పాత్రికేయులు మునీర్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన జీవితం ప్రజల కోసమే సాగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ ఎండి సంధాని, ఏం.డి అబ్బాస్, సీనియర్ పాత్రికేయులు బి. మల్లేష్, రహమత్ ఖాన్, వజీర్, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ కడారి శ్రీధర్, ఉపాధ్యక్షులు సకినాల శంకర్, ఉప్పులేటి నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, సంతోష్ చారి, బూర్ల రాజ్ కుమార్, వాసాల లింగయ్య, అక్బర్, విత్తనాల శ్రీనివాస్, ఏం.డి సలాముద్దీన్, జాడ క్రాంతి కుమార్, రవి, ఇప్ప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ తీరు పరిశీలించిన సీఐ

## పట్టణ వాసులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## జమ్మికుంట పట్టణ ఇన్ స్పెక్టర్ రామకృష్ణ గౌడ్



**అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 21** జమ్మికుంట పట్టణవాసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎస్ రామకృష్ణ గౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక గాంధీ చౌరస్తా వద్ద చిరు వ్యా పారులతో మాట్లాడారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ.. తమ వాహనాల పార్కింగ్ క్రమ పద్ధతిలో చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా చిరు వ్యాపారులు పట్టణవాసులు సైతం సహకరించాలని పేర్కొన్నారు.

# యోగాతో ఆరోగ్యం ఒత్తిడి నుండి విముక్తి ప్రశాంత జీవనం సాధ్యం

## పోలీసు కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు యోగా ద్వారా మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని, ఆరోగ్యం చేకూరి ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో దినచర్యగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సహకారంతో కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ. మానసిక ఒత్తిడిని జయించడానికి, ఆరోగ్యం మరియు ప్రశాంత జీవితానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా పోలీసులకు శారీరక, మానసిక ఒత్తిడులు అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించడానికి యోగా అభ్యసించడం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో భాగంగా ఉండటం మనకు లభించిన గొప్ప గౌరవమని, ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను గుర్తించి ప్రత్యేక గుర్తింపునిచ్చాయని తెలిపారు. చేసే పనిపై శ్రద్ధ పెంచుకోవడానికి, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని, యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా ట్రైనర్లు పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు తదితర ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ పోలీసు యాంటీ నార్కోటిక్ బ్యూరో వారి మిషన్ పరివర్తన్ లో భాగంగా, జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించనున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువతకు వాటి దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేసి చైతన్యం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో భాగస్వామ్యులై డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడతామని పోలీసు కమిషనర్ తో పాటు యోగా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు.

# సుబేదారి పోలీసు స్టేషన్ కు చేరకున్న

## బీఆర్ఎస్ లీగల్ టీం

వరంగల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వున్న వరంగల్ సుబేదారి పోలీసు స్టేషన్ కు బిఆర్ఎస్ లీగల్ టీమ్ చేరుకుంది. శనివారం ఉదయం అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌశిక్ రెడ్డిని కోర్టుకు హాజరుపరిచేందుకు ప్రాసెస్ చేస్తున్నారు. వైద్య పరీక్షల కోసం ఎంజిఎం తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బీఆర్ఎస్ లీగల్ టీం వచ్చాక వైద్య పరీక్షలకు తీసుకెళ్లాలని పోలీసులను కౌశిక్ రెడ్డి కోరినట్లు సమాచారం.

# జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు








**రాజన్న సిరిసిల్ల జిల్లా , జూన్ 21 (ప్రజాబలం ప్రతినిధి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో 17వ పోలీస్ బెటాలియన్ సిబ్బంది కలిసి యోగా కార్యక్రమంలోపాల్గొన్నారు కమాండెంట్ ఎమ్ఐ సురేష్ మాట్లాడుతూ మనిషి మానసిక,శారీరక ప్రశాంతతకు,ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను పాటిస్తున్నాయన్నారు. మనస్సును,శరీరాన్ని ఏకం చేసి ఆధ్యాత్మికతను అందించేదే యోగా అని చెబుతారు. యోగాను నిత్యం అభ్యసించడం వలన ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. భారతదేశంలో వేద కాలం నుంచే యోగ ఉందని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వర్ రావ్ , అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కొత్తచెరువు పార్కులో బిజెపి పట్టణ అధ్యక్షుడు ధూమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సామూహిక యోగ కార్యక్రమంలో మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రతిపాదనను ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ముందు పెట్టారని దానికి ఐరాస మద్దతు లభించడంతో 2015 జూన్ 21నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఆరోజున అన్ని దేశాలు యోగా డేగా పాటిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్డి బోయిన గోపి పట్టణ బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో గల పద్మనాయక కళ్యాణ మండపంలో సామూహిక యోగా కార్యక్రమం ఆయుష్ మరియు పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ డిఎంహెచ్ఓ రజిత సిరిసిల్ల ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.రామకృష్ణ, డా. నయీమ్, జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శశి ప్రభ, సహాయ నోడల్ అధికారులు డా.సౌమిని డాక్టర్ శ్వేత, డా.సాయి దీప్తి,డిపిఎం తిరుపతి, జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి రామదాసు, పతాంజలి సమితి సీనియర్ సలహాదారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, భారత్ స్వాభిమాన్ అధ్యక్షుడు గుడ్ల రవి, రాజేందర్, డిపిఓ సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు బుచ్చయ్య, పతాంజలి సమితి అధ్యక్షులు బిల్ల శ్రీకాంత్, అంతర్జాతీయ యోగ క్రీడాకారులు పెరుమండ్ల దేవయ్య, యోగాసనా స్పోర్ట్స్ సహాయ కార్యదర్శి చిటికెన శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆల్ స్టేయిల్ మార్షల్ ఆర్ట్ అధ్యక్షులు ఓద్నాల శ్రీనివాస్, ఇందిరాపార్క్ నిత్య సాధన సాధకులు పాల్గోన్నారు.

# యోగ సాధన వృత్తిలో వచ్చే వత్తిడిని తగ్గిస్తుంది

రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు

యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనం సొంతం.

- భారత్ ప్రపంచానికి ఇచ్చిన విలువైన కానుక యోగా
- యోగ దినోత్సవంలో పాల్గొన్న 180 మంది పోలీసు అధికారులు సిబ్బంది
- జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు.

వనపర్తి జూన్-21: ప్రపంచ పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో సాయుధ దళ రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు.మొదటగా యోగా శిక్షకుడు కానిస్టేబుల్ రాజశేఖర్ యోగ ను సిబ్బందికి తెలియజేస్తూ, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, ఆసనములు సిబ్బంది ద్వారా చేయించారు. జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది అందరూ వివిధ రకాల సూర్య నమస్కారాలు, ఆసనములు, వివిధ రకాల ప్రాణాయాములు స్వయంగా చేశారు.

ఈ సందర్భంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మొదటగా సిబ్బందికి పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆధునిక సమాజపు పోకడలకు లొంగిపోయి, అనారోగ్యంతో కునారిల్లుతున్న మనిషికి యోగా ప్రకృతిసిద్ధమైన శక్తిని అందిస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈరోజు యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అతి చిన్న వయసులోనే రోగాలకు గురవుతూ ప్రమాద పరిస్థితులు నెలకొంటున్న నేటి పరిస్థితుల్లో యోగా, సూర్య నమస్కారాలు, నడక వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు.యోగ అనేది వయసుకు సంబంధం లేకుండా అందరూ చేసే ఒక సాధనమని పేర్కొంటూ, యోగా వల్ల, ఆసనాల వల్ల అనారోగ్య బారిన పడకుండా, శారీరక దృఢత్వాన్ని కాపాడుకో వచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసులు రేయింబవళ్లు 24 గంటలు విధులను నిర్వర్తిస్తుంటారని వారికి యోగ ఎంతగానో తోడ్పాటు అందజేస్తుందని, ఆరోగ్యాన్ని కాపాడుతూ విధులను నిర్వర్తించాలని సూచించారు. యోగ ప్రాణాయామము ఆసనాలు వలన మానసిక, శరీరక విశ్రాంతి, ఉపశమనం లభించి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.గుండెకు, శరీరానికి, మనసుకు అన్నిటికీ యోగ ఉత్తమమైన మార్గమని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు పోలీస్టేషనలలో అధికారులు, సిబ్బంది యోగా దినోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. పోలీసు అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట,గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ అనారోగ్యం పాలుకాకుండా ఒత్తిడి వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు,శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, బిసిఆర్బి ఎస్సై తిరుపతిరెడ్డి, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, మగ్ధంభారీ, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు భరోసాకు

# రామ్...రామ్ పలకనున్న కాంగ్రెస్

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక తప్పని పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి ఉంది

## గోపాల్ పేట,రేవల్లి,ఏదుల మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి. జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉమ్మడి గోపాల్ పేట మండలం ముఖ్యనాయకుల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైనా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యం అని అన్నారు.అందుకే బి.ఆర్.ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని అన్నారు.రేపటి నుండి మండలాల ముఖ్యనాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఎట్లా తూట్లు పొడిచింది అని వివరించండి అదేవిధంగా మన శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన 420హామీలు,6గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలలో చులకన అయ్యిందని ఎన్నికల అంతరం గ్యారంటీగా రైతు భరోసా ఎత్తివేస్తారని జోస్యం చెప్పారు.

ప్రజలలో కె.సి.ఆర్ పట్ల,బి.ఆర్.ఎస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికలలో పోరాడాలని అన్నారు.పార్టీ పట్ల నిబద్ధత,నాయకుణ్ణి పట్ల విధేయత ప్రజల పట్ల విశ్వాసంతో పనిచేసిన నాయకులను అభ్యర్థులుగా నియమించాలని పిలుపునిచ్చారు.ఎన్నికలలో నాయకులు,కార్యకర్తలు ఏవిధంగా వ్యవహరించి ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను నిరంజన్ రెడ్డి వివరించి ఎన్నికలకు సిద్ధం చేశారు. గ్రామాలవారిగా నాయకుల అభిప్రాయాలు స్వీకరించి వాటికి సూచనలు చేశారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు,శివరాం రెడ్డి,మాజీ జి.ఖ.ు.అ భీమన్న,మాజీ ఎం.పి.పిలు సంధ్య తిరుపతయ్య,సేనాపతి,మాజీ సర్పంచులు రమేష్,శేఖర్,హర్యానాయక్,మతీన్,బంకల.స్వామి,చిట్యాల.రాము,శ్రావణ్ కుమార్ అన్ని గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

## డాక్టర్ సి ఉమా గౌరీ




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 21:** జిల్లా వైద్య %ఆ% ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో
అంతర్జాతీయ యోగా దినోత్సవం (%×ఙ%) వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ,
ఆరోగ్యం శ్రేయస్సు మరియు
యోగా అభ్యాసాన్ని పెంపొందించడం, శారీరక, మానసిక శ్రేయస్సుకు యోగా ఒక మార్గం మరియు ఆరోగ్యకరమైన జీవితం కోసం జీవనశైలి మార్పు కోసం మన రోజువారీ జీవితంలో యోగాను అంతర్భాగంగా స్వీకరించాలని ఉద్యోగులను ప్రజలందరినీ కోరారు. యోగ ఇన్స్ట్రక్టర్ జ్యోత్స్న కలెక్టరేట్ సిబ్బంది, వైద్య మరియు ఆరోగ్య శాఖల ఏఎన్ఎంలు, మరియు ఆశాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి జూన్ 21** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన %చీూ%, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. పట్టణానికి చెందిన యోగా గురువు కోడిగూటి మొగిలయ్య హాజరై కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి యోగ ఆసనాలను చేయించారు. వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగతోనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. నిత్య జీవితంలో యోగ చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యం పొందుతామన్నారు. కాగా, ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. అనంతరం యోగా గురువు మొగిలయ్యను కళాశాల అధ్యాపకుల సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్- ప్రిన్సిపాల్ డా. ఓదెలు కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. కె. రాజేంద్రం, డా. కె.గణేష్, వి.కిరణ్ కుమార్, డా.రవి, ఎల్. రవిందర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలో రైతు భరోసా పథకం

## జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జూన్ 21:** రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతకు అండగా ఉంటూ ఆర్థిక చేయూతను నందిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 5015 మంది రైతుల ఖాతాలలో 4.23 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. విడతల వారిగా రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు పడతాయని, వ్యవసాయానికి పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ పెంపొందించేందుకు రైతు భరోసా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వము రైతు భరోసా నిధులు అందించడం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుతోనే అభివృద్ధి,సంక్షేమం

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశంలో

## పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 21 :** శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపీ,జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) చైర్మన్ కడియం కావ్య గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అధికారులు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు.పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

అంగన్వాడి కేంద్రాలపై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం స్టూడెంట్ టీచర్ రేషియో ప్రకారం కూడా లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్స్ ప్రారంభించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాతాన్ని మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పండించేందుకు రైతులకు ప్రోత్సాహం ఇవ్వండి

## రైస్ మిల్లర్లకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన

విజయవాడ, జూన్ 20, రైతులు ఖరీఫ్ సీజన్‌లో ప్రజలు కోరుకునే సన్న బియ్యం పండించేలా రైస్ మిల్లర్లు ప్రోత్సహించాలని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.విజయవాడ కానూరు సివిల్ సప్లై భవనంలో ఈరోజు జరిగిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశంలో మంత్రి మాట్లాడారు."రైతులకు లాభం చేకూరేలా, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా మిల్లర్లు సమిష్టిగా పనిచేయాలి. దేశీయ వినియోగం మాత్రమే కాదు, బియ్యం ఎగుమతులు (ఎక్స్‌పోర్ట్) కూడా లక్ష్యంగా పెట్టుకుని మిల్లర్లు ముందుకు సాగాలి," అని మంత్రి మనోహర్ పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజల ఆహారపు అలవాట్లను దృష్టిలో పెట్టుకుని సన్న బియ్యం వినియోగాన్ని ప్రోత్సహిస్తోందని, అందుకే రైతులు ఆ దిశగా మొగ్గు చూపేలా రైస్ మిల్లర్లు కీలక పాత్ర పోషించాలని ఆయన తెలిపారు.

# అధికారుల పై ఆగ్రహించిన కలెక్టర్

## సదాశివపేట కేజీబీవీ నీ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.

## ఏకరూప దుస్తుల పంపిణీలో ఆలస్యంపై కలెక్టర్ ఆగ్రహం.

## స్పెషల్ ఆఫీసర్, ఇంచార్జి ప్రిన్సిపల్ కు షోకేస్ నోటీసులు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/పట్టణంలోని సిద్ధాపూర్ రోడ్ లో గల కేజీబీవీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంటగదిని విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని కలెక్టర్ పరిశీలించారు,ఉదయం టిఫిన్ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుంది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు,విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీలో జాప్యం జరగడం పట్ల కలెక్టర్ ఎంఈఓ శంకర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు,శనివారం సాయంత్రంలోగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి కావాలని ఎంఈఓ ను ఆదేశించారు,ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఊర్మిళ, స్పెషల్ ఆఫీసర్ లలిత లకు షోకాసు నోటీసులు అందజేశారు,ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్‌లో జిల్లా న్యాయమూర్తులతో కలెక్టర్ మను చౌదరి భేటీ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 21:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్ జడ్జి ఎస్ ఎన్ శ్రీదేవిని జిల్లా కలెక్టరు మరియు మేజిస్ట్రేట్ మిక్కిలినేని మను చౌదరి మర్యాదపూర్వకంగా కలిసారు. శనివారం అల్వాల్ లోని లయోలా కాలేజీలో సెషన్ జడ్జితోపాటు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి. తిరుపతి, 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం .వెంకటేశ్వరరావు లను కూడా కలిసారు.

# మై వేములవాడ చాటబుల్ ట్రస్ట్ చే బాధిత

## కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం.



**వేములవాడటౌన్, ( ప్రజాబలం ),** సిరిసిల్ల పట్టణం నిరుపేద కుటుంబానికి చెందిన గూడూరు శేఖర్ కుమారుడు మనీష్ (3) లివర్ జాండీస్ వ్యాధి వల్ల లివర్ మార్పిడి చేయాలని, దీనికి 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని హైదరాబాదులోని అంకుర హాస్పిటల్ డాక్టర్లు తెలియజేయడంతో దిక్కుతోచని పరిస్థితులలో అబ్బాయి తండ్రికి సంబంధించిన మిత్రులు వారి వంతు సహాయంగా 2 లక్షల వరకు సహకారం అందించారు. మీకు తోచిన సాయం అందించండి అని కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇతర వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయడంతో దాతలు స్పందించి 7431 రూపాయల అందించడంతో ట్రస్టు ద్వారా కొంత కలిపి శనివారం రోజున సిరిసిల్ల వెళ్లి బాధితుని తాత రాఘవులుకు చెక్కు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వోద్నాల వేణు, గజ్జల శ్రీనివాస్, పొలాస రాజేందర్, కొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం కావాలి

## పోలీసుల ప్రతిభను వెలికితీసేందుకే జిల్లా స్థాయి పోలీసు డ్యూటి మీట్

## ఉత్తమ ప్రతిభ ఆధారంగా జోనల్ డ్యూటి మీట్ కు ఎంపిక

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 21(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/శనివారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా స్థాయి రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు.

విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలని ఆదేవిధంగా న్యాయనిరూపణ జరగాలంటే సరైన, అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని జిల్లా ఎస్పీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని నిర్వహిచడం జరుగుతుంది అన్నారు. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించడం, జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్విహించబడుతాయి.ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 21 :** శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరుచుకోవడానికి యోగా అమూల్యమైన సాధనమని అన్నారు.మన దైనందిన జీవితంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తోంది. మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో తోడ్పడుతుంది తెలిపారు.యోగ శరీరం, మనస్సు, ఆత్మకు మధ్య సమతుల్యతను సాధించే ప్రాచీన భారతీయ సంప్రదాయ విధానమని అన్నారు. యోగాను ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు అని నేను బలంగా నమ్ముతున్నాను అన్నారు.నిత్యజీవితంలో ప్రతి ఒక్కరూ యోగాను భాగం చేసుకోవాలని అన్నారు. అనంతరం యోగా నిర్వాహకులను ఎమ్మెల్యే గారు శాలువాతో ఘనంగా సన్మానించారు

## యోగాతో ఆయుషు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు.

## యువత వ్యసనాలకు బానిస కావద్దు కలెక్టర్ దివాకర టిఎస్





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 21 :** ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన వారి ఆయుషు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డి బ్ల్యూ సి డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో అదనం కలెక్టర్ మహేందర్ జి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి గోపాల్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు. యువతీ యువకులు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ఆరోగ్యం కోసం యోగా చేయాలని అన్నారు.

ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరి చేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.

అనంతరం యోగ ఆసనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు,

జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ లు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు లాక్

## ధనురా తెలంగాణ గ్రామీణ బ్యాంకు నిర్వాహకం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జూన్ 21 ప్రజాబలం )** అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలో గల, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, రైతులకు ప్రభుత్వం రైతులకు పంట సాగుకోసం, జమచేసిన రైతు భరోసా డబ్బులు, ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు, క్రాప్ లోన్ కడితేనే ఇస్తామంటూ వేధిస్తున్నారు, కొడుకు క్రాప్ లోన్ కోసం,తండ్రి పెన్షన్ డబ్బులు, రైతు భరోసా డబ్బులు, భార్య క్రాఫ్ట్ లోన్ కోసం, భర్త పొలం రైతు భరోసా,డబ్బులు ఇవ్వకుండా బ్యాంకు అకౌంట్స్ లాక్ చేశారు, ఇదేమిటని ప్రశ్నించగా, ఫీల్డ్ ఆఫీసర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, లోన్ రెన్యువల్ చేసుకుంటేనే డబ్బులు ఇస్తామని, లేదంటే ఇవ్వమంటూ రైతులను బెదిరిస్తున్నాడని, రైతులు తెలియజేశారు, ఇలాగైతే పంట సాగు చేసేది ఎలా అని రైతులు, కన్నీటి పర్యంతమయ్యారు, తమకు రైతు భరోసా డబ్బులు వచ్చేలా చూడాలని అధికారులను వేడుకుంటున్నారు....

# రైతు భరోసా కోసం బీఆర్ఎస్ మహా ధర్నా

పటాన్ చెరు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాధర్నా నిర్వహించారు.

మహాధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు,మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం గడువులోగా పూర్తి చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఆకస్మిక తనిఖీ





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ - 21 (ప్రజాబలం ప్రతినిధి)**ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మెడికల్ కళాశాల సమీపంలో రూ. 5 కోట్ల నిధులతో ఎకరం స్థలంలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణ పనులను ఈ ఏడాది నవంబర్ లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవనం అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సభ్యులకు మీటింగులు, శిక్షణ వివిధ ప్రభుత్వ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు మ్యాథ్స్ పాఠ్యాంశాలు బోధించి.. ప్రశ్నలు వేసి.. సమాధానాలు రాబట్టారు. ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఖమ్మం లో గొర్రెల పెంపకం దారుల సమావేశం

## కరపత్రాల ఆవిష్కరణ లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి జూన్ 22 (ప్రజాబలం)** ఖమ్మం ఈనెల 22న అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవుల సమస్య ల పై జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశంను జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు శనివారం నాడు జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయంలో ఈనెల 22న ఖమ్మం బైపాస్ రోడ్, రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశం కరపత్రాలను మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న తోడేటి లింగరాజు, బండారు ప్రభాకర్, పొదిలి భూపతి చిర్ర నరసింహారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో నే కాకుండా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యాదవులకు రాజకీయ ప్రాతిపదిక ప్రకారంగా తీరని నష్టం జరిగిందని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై కూలంకషంగా పరిశీలించి యాదవులకు ప్రాతినిధ్యం కల్పించాలని యాదవుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావనకు రావాలంటే, యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టులలో జిల్లా యాదవులకు ప్రాతినిధ్యం కల్పించాలని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ ఆర్ డి పి, ఎన్సీడీసీ స్కీములను పునరు ద్ధరించాలని కార్పొరేషన్ పరిధిలో గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమాలకు ముందు జరిగే ఈ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 19 నెలలు అయినప్పటికీ కురుమ యాదవుల సంక్షేమం అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించండి




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 21** ప్రైవేట్ విద్యా సంస్థలు చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 100% రాయితీ కల్పించాలని చెప్పి కోరుతూ జిల్లా విద్యాధికారి జారీ చేసిన సర్క్యులర్ కాపీని, వినతి పత్రాన్ని మండల విద్యాధికారిని హేమలత కు తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) హుజురాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహన్, ఏబూసి సంపత్, లు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న విలేకరుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ కల్పించాలని జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి వెంటనే సర్కులర్ జారీ చేశారని తెలిపారు. జిల్లా అధికారి జారీ చేసిన సర్కులర్ ను జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక సంవత్సరాలుగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎంతో కృషి చేస్తున్న జర్నలిస్టులకు విద్యాశాఖ జారిచేసిన సర్కులర్ ఎంతో దోహదపడుతుందని ప్రతి పాఠశాలలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ వంద శాతం రాయితీ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎండి ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలి




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 21:** కళ్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం నిర్వహించబోయే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆవిర్భవించి దేశానికి వెలుగులు పంచుతూ ఉద్యోగుల కుటుంబాలు ఉన్నత శిఖరాగ్రానికి చేరడానికి విద్యా అవసరమని భావించిన అప్పటి సీఎండి బి.ఎన్.రామన్ ఆలోచనల నుండి మొట్టమొదటిగా ప్రారంభించుకున్న మందమర్రి కళ్యాణిఖని ఏరియాలోని సింగరేణి ఉన్నత (ఎయిడెడ్) పాఠశాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ఉత్సవాలకు సిద్ధమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఎన్ రామన్ ఆలోచనలతో పుట్టుకొచ్చిన విద్యా బోధన విధానం మధ్యలో తగ్గినప్పటికీ ప్రస్తుత చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ నేతృత్వంలో కార్పోరేట్ విద్యాసంస్థలు అందించలేని అప్గ్రేడ్ కోర్సులను అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాముఖ్యతనిస్తూ వారు ఆర్థికంగా, వ్యాపార రంగంలో, విద్యారంగంలో పట్టు సాధించే విధంగా వివిధ కోర్సులను ప్రవేశపెడుతున్నారన్నారు. రియల్ ఉమెన్ ఎంపవర్మెంట్ నినాదంతో విద్యారంగంలో మహిళలను చైతన్య పరుస్తున్నారని చెప్పారు. మారుమూల ప్రాంత ప్రజలకు కూడా నామ మాత్రపు ఖర్చులతో విలువైన విద్యను అందించాలని సింగరేణి సంకల్పిస్తుందని ప్రస్తావించారు. సీబీఎస్సీ విద్యను సింగరేణి పాఠశాలలో లాంచనంగా ప్రారంభించి అన్ని పాఠశాలలకు విస్తరించే యోచనలో యాజమాన్యం ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచాన్ని శాసించే దిశగా ఏఐ టెక్నాలజీ వృద్ధి చెందుతున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలల్లో తీసుకువచ్చే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని ఉద్ఘాటించారు. మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన బోధనలు అందిస్తున్న ఉపాధ్యాయుల అసౌకర్యాలను గుర్తించి వారికి తగు న్యాయం జరిగే విధంగా సీఎండీ దృష్టికి తీసుకువెళ్లినట్టు వెల్లడించారు. వారికి సింగరేణి సంస్థ అందిస్తున్న సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలిటెక్నిక్ ఇంటర్ డిగ్రీ పీజీ మహిళా కళాశాలలోని విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని కొనియాడారు. పట్టభద్రులు, అర్హులైన అభ్యర్థులను ఉపాధ్యాయులుగా ఎంచుకొని బోధనలు సాగిస్తున్న సింగరేణి పాఠశాలల్లో కంప్యూటర్ సైన్స్ డిజిటల్ ల్యాబ్ లతో పాటు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యం, ఉచిత భోజనం, ఉచిత యూనిఫాం, ఉచిత పుస్తకాలు అందిస్తూ పచ్చని చెట్లు, వెలుతురు ప్రసరించే తరగతి గదులు విశాలమైన పది ఎకరాల స్థలంలో ప్రకృతి ఒడిలో విద్య బోధన అందించే పాఠశాలలు కేవలం సింగరేణికి మాత్రమే సొంతమని గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మందమర్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
## -మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశంతో పోలీస్ శాఖ అవగాహన



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో సామూహిక యోగా సాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యమని చాటుతూ, అదే వేదికగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మాదకద్రవ్యాల నిరోధ వారోత్సవాల" అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గాజర్ల దేవేందర్, సి. ఐ కాసర్ల శశిధర్ రెడ్డి లు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, యోగా మనస్సుకు ప్రశాంతతను, శరీరానికి దృఢత్వాన్ని ఇస్తుందన్నారు.



అయితే, నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి తమ విలువైన భవిష్యత్తును, కుటుంబాల ఆనందాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల మహమ్మారిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అమ్మకం, సరఫరాకు సంబంధించిన అనుమానిత సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించడం ద్వారా ప్రజలు తమవంతు సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. "యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ వీక్" లో భాగంగా, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంతో పోలీస్ శాఖ ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. ముఖ్య అతిథి జి. దేవేందర్ మాట్లాడుతూ, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంత అవసరమో, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా సామాజిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. యోగా దినోత్సవం వంటి పవిత్రమైన వేదికపై మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం అభినందనీయమని మందమర్రి పోలీసులను కొనియాడారు. కార్యక్రమం ప్రారంభంలో యోగా గురువుల పర్యవేక్షణలో యోగా సాధకులు, పోలీస్ సిబ్బంది, సింగరేణి కార్మికులు, మరియు ప్రజలు ఉత్సాహంగా సామూహిక యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్, పోలీస్ సిబ్బంది సింగరేణి అధికారులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ యోగ డే వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 21** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ మరియు మున్సిపల్ డిపార్ట్మెంట్ సంయుక్త నిర్వహణలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నీరజ ఆధ్వర్యంలో యోగాడే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ డి.ఈ సుమతి, డిస్టిక్ ఇంచార్జ్ డాక్టర్ పద్మజ, ప్రాజెక్టు మేనేజర్ రవీందర్ రాథోడ్, సబ్ ఇన్స్పెక్టర్ 2 శ్రీనివాస్, మెప్మా టి.ఎం.సి ఏనుగు రఘు రామ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డిపార్ట్మెంట్కు చెందిన యోగ ట్రైనర్లు శైలజ, రామ్మోహన్ లు అందరికీ యోగ సంబంధించిన కొన్ని ఆసనాలు ప్రాణాయామాలు చేయించారు. యోగ పోటీలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో యోగా శిక్షకులు కొంపల్లి రమేష్ కుమార్, రజిత, వ్యాపార సంఘ అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య, మాజీ అధ్యక్షులు నాకోటి వెంకటేష్,ఆర్ఎస్ఎస్ నాయకులు రామటేంకి దుర్గ రాజ్, డ్వాక్రా గ్రూపు మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



## వాల్యూ జోన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 21:** యోగాను ప్రతి ఒక్కరు ప్రతి రోజు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. నాచారం వాల్యూ జోన్ హైపర్ మార్ట్ ఆధ్వర్యంలో శనివారం నాచారం డివిజన్ లో వాల్యూ జోన్ స్టోర్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి యోగాన్ని పరిచయం చేశారు. ఇప్పుడు యోగాను 102 దేశాలు జూన్ 21 రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకుంటున్నారు అని అన్నారు. యోగా చేయడం వల్ల శరీరానికి ఆరోగ్యం మనసుకు ఉల్లాసంగా ఉంటుంది. యోగాను విద్యలో ఒక భాగం చేయాలి అని విద్యార్థులకు స్కూల్ దశ నుండే యోగాను నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్,ప్రకాష్,మోహన్ రెడ్డి, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్, అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్, నవీన్ కుమార్, రవికాంత్, రాఘవేంద్ర రెడ్డి ఉదయ్, కిరణ్ రెడ్డి ,బాలు , వాల్యూ జోన్ హైపర్ మార్ట్ యాజమాన్యం, స్టోర్ మేనేజర్ రాజేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## కేటీఆర్ పై గజ్జల కాంతం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం, బి ఆర్ ఎస్ నాయకులు.

**సినీ నటి తో కేటీఆర్ కు అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు సమంజసం.**
**నీ పార్టీలో తల్లి లాంటి మహిళ నేతలు ఉన్నారని మర్చిపోయావా.**
**ఆధారాలు ఉంటే భేషరతుగా నిరూపించు, లేకుంటే ముక్కు నెలకు రాయి.**
**ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు మానుకో కాంతం, లేకుంటే నీ అంతు చూస్తాం.**
**వేములవాడలో బి ఆర్ ఎస్ పార్టీ నేతల ప్రెస్ మీట్.**

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ నేత గజ్జల కాంతం చేసిన అనుచిత వ్యాఖ్యలను వేములవాడ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తీవ్రంగా ఖండించారు. వేములవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత, యువతకు రోల్ మోడల్ మాజీ మంత్రి కేటీఆర్ కు, సినీ నటి తో అక్రమ సంబంధం అంటగట్టడం ఎంతవరకు నీకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. నీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో మీడియా ముందు చూపించు, లేకుంటే ముక్కు నేలకు రాసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా నీ పార్టీలో కూడా తల్లి లాంటి మహిళ నేతలు ఉన్నారన్న విషయం మర్చిపోయావా కాంతం మంటూ ఎద్దేవా చేశారు. గతంలో కొండ సురేఖ కూడా సినీనటితో అక్రమ సంబంధం అంటగట్టి యావత్ సినీ పరిశ్రమను



అవమానపరిచిందని ఆయన గుర్తు చేశారు. మరోసారి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే రాబోయే రోజులలో నీ అంతు చూస్తామంటూ ఆయన హెచ్చరించారు.
ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, సిరిగిరి చందు, తంపుల సుమన్, పండుగ తిరుపతి, మల్లారం తిరుపతి తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## కోడెలకు పచ్చిగడ్డి వితరణకు దాతలు ముందుకు రావాలి.

### జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి.
### పచ్చిగడ్డి వితరణ చేసిన పలువురు దాతలు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతి పాత్రమైన కోడెలకు దాతలు పచ్చిగడ్డి వితరణ చేసేందుకు ముందుకు రావాలని జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో దాతలను కోరారు. కోడెలకు దాతలు పచ్చిగడ్డి వితరణ చేసి రాజన్న సేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.
చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన పెగ్గర్ల రమేష్ రావు, రైతుల ఆధ్వర్యంలో ఏనుగుల అనిల్ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలకు దాదాపు 1500 కిలోల పచ్చిగడ్డి పంపించారని తెలిపారు. ఇప్పటిదాకా 7500 కిలోల పచ్చి గడ్డిని దాతలు వితరణ చేశారని వివరించారు. వితరణ చేసిన వారిలో రాజన్న భక్తులు, రైతు బిడ్డలు చంద్రశేఖర రావు, రామారావు, బోడపట్ల జలంధర్, ఈగ ప్రవీణ్, మనోహర్ ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఎవరివద్దనైనా మిగులు గడ్డి ఉంటే స్వామివారి కోడెలకు ఇవ్వాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## డిఐతో పాటు ఇద్దరు పోలీసులపై వేటు

సికింద్రాబాద్ మహంకాళి డిఐ వై కె ప్రసాద్ తో పాటు మరో ఇద్దరూ కానిస్టేబుల్స్ లు సస్పెండ్ అయ్యారు. హవాలా మనీ పట్టుకోని డబ్బులు డిమాండ్ చేసారు. నిందితులనుంచి ఆరు 6 లక్షలు డిఐ,కానిస్టేబుల్స్ వసూలు చేసారు. బాధితులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిఐ ప్రసాద్,కానిస్టేబుల్ శ్యామ్,మహేష్ లును సిపి సివి అనంద్ సస్పెండ్ చేసారు.

## పుస్తకాలు, డ్రెస్సులు అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు వినతిపత్రం.

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల పరశురాములు



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా తయారు చేస్తున్నారని, సామాన్యులకు విద్య భారంగా మారుతుందని, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉన్న పాఠశాలలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల పరుశురాం వేములవాడ ఎంఈఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు నాగారం కొమరవ్వ, విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్, సోషల్ మీడియా వారియర్స్ గడ్డం నరేష్, వేములవాడ కార్యదర్శి చంద్రగిరి అఖిల, అర్బన్ మండల అధ్యక్షులు మ్యాన సుమ, ఎల్లారెడ్డిపేట అధ్యక్షులు బాధా పోచవ్వ, అర్బన్ కార్యదర్శి సామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులు, అంతస్తుల కంటే విలువైనది విద్య, ఎంపీడీవో జయశీల.

## చంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి టాపర్స్ కు సన్మానం.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో టాపర్ గా నిలిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి చంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సి.రామరాజు మాట్లాడుతూ విద్యాదానం మహాదానం అని గ్రామీణ పాఠశాలలో విద్యార్థులను పై చదువుల్లో రాణించడం కోసం ప్రోత్సహించడంలో చంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బోయినపల్లి ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ విలాసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించడం, మరియు మండల టాపర్ గా ఈ పాఠశాల నుండే విద్యార్థి రావడం, ఈ స్కూల్ ఉపాధ్యాయుల కృషికి నిదర్శనం అన్నారు. సమాజంలో భూమి, భవనాలు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువుల కన్నా విద్యా చాలా గొప్పదని ప్రతి విద్యార్థి విద్యనే ఆయుధంగా మలచుకొని అనేక విజయాలు సాధించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, ట్రస్ట్ చైర్మన్ సి. రామరాజు- లక్ష్మీ దంపతులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయుడు వెంకట హనుమాన్, మోహనకృష్ణ, లక్ష్మయ్య, శోభారాణి, మధు. సురేందర్ రెడ్డి, ప్రకాష్, శ్రీనివాస్, శమంతకమణి, స్వర్ణలత, క్లస్టర్ పీఆర్పీ తిరుపతి పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

### తెలంగాణ కల సహకారమైన, రాష్ట్ర ఏర్పాటును కళ్ళారా చూడకుండానే కన్నుమూయడం బాధాకరం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం అవిశ్రాంతంగా పోరాటం చేసిన మహానుభావుడు తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. తెలంగాణ కళా సహకారమైన, రాష్ట్ర ఏర్పాటును కళ్ళారా చూడకుండానే ఆచార్య శంకర్ కన్నుమూయడం బాధాకరమన్నారు. రాష్ట్రం కోసం ఆయన పరితపించి, మన తెలంగాణకు నీళ్ళు, నిధులు, నియామకల్లో జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి, మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ, తెలంగాణ సిద్ధాంతకర్త, తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన ప్రొఫెసర్ ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన జిల్లా అధ్యక్షుడు పలాస నరేందర్ ఘనంగా నివాళులు అర్పించారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని, ఆరు దశాబ్దాల తెలంగాణ చుక్కని అని, తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని కొత్తపెల్లి జయశంకర్ అని నరేందర్ ఆయన సేవలను కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు, సలహాలు, భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని, ఆజన్మాంతం బ్రహ్మచారిగా, తెలంగాణ రాష్ట్ర సాధననే ఆశగా, ఆశయంగా, ధ్యేయంగా, లక్ష్యంగా, శ్వాసగా జీవించారని నరేందర్ కొనియాడారు.

తెలంగాణకు మార్గదర్శకుడు, మా తెలంగాణ మాకు కావాలి అని, విద్యార్థి దశ నుంచి ఎలుగెత్తిన మహనీయుడని, తెలంగాణ శ్వాస, ధ్యాసగా చివరి వరకు కూడా పోరాడిన జయశంకర్ కు తగిన గుర్తింపు రాలేదని, తెలంగాణ రాష్ట్రంలో ఊరూర ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ విగ్రహాలను పెట్టి, తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాల్సి ఉండాల్సింది అన్నారు. ఎందుకో జయశంకర్కు రావలసిన గుర్తింపు ప్రభుత్వాల తరపున రాలేదని, ఇకనైనా జయశంకర్ కు తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా బీసీ సాధికారిత సంఘం పక్షాన అధ్యక్షుడు పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హనుమాజీపేటలో యోగ మాస్టర్ తిరుపతి ఆధ్వర్యంలో 98 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు యోగాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్నేని శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప బహుమతి యోగా అని తెలిపారు. యోగా ద్వారా శారీరక, మానసిక, ఆరోగ్యం చేకూరుతుందని, అనేక దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే శక్తి యోగాకు ఉందన్నారు. యోగాను మానవ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ప్రతిరోజు ఒక అరగంట పాటు ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, ఆసనాలకు సమయం కేటాయించినట్లయితే జీవితకాలం ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ప్రభాకర్, వేములవాడ రూరల్ మండలం బిజెపి అధ్యక్షుడు బోరుగుపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.




## వేములవాడ రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు.

### మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, అవగాహన వారోత్సవాలు, వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి కస్తూరిబా పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21ని ఉద్దేశించి వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగ ప్రతి ఒక్కరికి అవసరమని, ప్రతిరోజు ఉదయం కొంచెం సమయం యోగాకి కేటాయించాలని తద్వారా ఆరోగ్యంగా ఉండడానికి మానసిక ప్రశాంతతకు యోగా చాలా బాగా ఉపయోగపడుతుందని, మంచి ఏకాగ్రత కలిగి మనం అనుకున్న పనులను సక్రమంగా నిర్వహించడంలో యోగ ప్రముఖ పాత్ర వహిస్తుందని, యోగ వల్ల మెదడు, మనసు సమన్వయంతో ఉండి చెడు ఆలోచనలు లేకుండా మంచి నిర్ణయాలు తీసుకోవడంలో ఉపయోగపడుతుంది తద్వారా మనం అనుకున్న లక్ష్యం చేరుకోవడంలో కూడా యోగ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఇప్పటినుండి డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి ఉండి దాని నుండి దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా ప్రధానోపాధ్యాయురాలు పద్మ, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ధ్రువపత్రాలు లేని స్కూల్ బస్సులు సీజ్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి, ( జూన్ 21 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం పరిధిలోగల, అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాలలోని, ప్రైవేటు పాఠశాలల బస్సులను, పోలీసులు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు, తనిఖీలు నిర్వహించారు, సరైన ధ్రువపత్రాలు లేని,3, పాఠశాలల బస్సులను, అధికారులు సీజ్ చేసినట్లు, ఎస్ఐ శంకర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ఏఎం వీణ శ్రీనివాసులు తెలిపారు, వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకుండా, విద్యార్థులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారు, బస్సులకు సంబంధించి ఫిట్నెస్, ఇన్సూరెన్స్, తదితర పత్రాలు, అందుబాటులో ఉంచుకొని వాహనాలను రోడ్లెక్కించాలని సూచించారు.....

## ఎన్నికల వరకే రాజకీయాలు, తర్వాత అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం.. కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్బిజెపికి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బేటీ అయ్యారు. మంత్రి పదవి ఆశించిన ఎమ్మెల్యే కవ్వంపల్లికి చివరి క్షణంలో చేజారిపోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ బేటీ కావడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తుంది. రాజకీయ ప్రత్యర్థి పార్టీలైన కాంగ్రెస్ బిజెపి నేతలు భేటీ కావడం రకరకాలుగా చర్చ సాగుతుంది. తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 75 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులు ప్రారంభించేందుకు వెళ్లిన సందర్భంగా ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా ఆహ్వానం మేరకు కవ్వంపల్లి క్యాంప్ ఆఫీస్ కు వెళ్లినట్లు బండి సంజయ్ ప్రకటించారు.

మానేర్ నదిపై గన్నేరువరం- చింతకుంట మధ్య హైలేవల్ బ్రిడ్జి పై చర్చించినట్లు తెలిపారు. 77 కోట్ల వ్యయంతో 18 కి.మీల పొడువున హైలెవెల్ బ్రిడ్జిని కేంద్ర నిధులతో నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో ఇద్దరం కలిసి ప్రతిపాదనలు తయారు చేసేందుకు చర్చించినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు, తర్వాత అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామని బండి సంజయ్ స్పష్టం చేశారు. జోడెద్దుల్లా కలిసి పని చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com